ప్రజాశక్తి

Vol. 7, no. 18

(Oct. 31, 1945)

బెజవాడ, 1945

Record no. 683

Prajāśakti

Vol. 7, no. 18

(Oct. 31, 1945)

Bejavāḍa, 1945

Record no. 683

Regd. No M. 4486

0-2-0

ప్రజాశక్తి

సంపుటి 7 బుధవారం 31-10-45 సంచిక 18

నవంబరు దినోత్సవం

స్వాతంత్ర్య ప్రజాస్వామ్యాల సాధనకు

నవంబరు 7. 28 ఏళ్ళక్రితం. ఆనాడు సోవియట్ విప్లవం విజయవంత మయింది. ప్రపంచ కార్మిక విజయపతాకం సగర్వంగా తలెత్తింది. విశ్వమానవ జాతిలో అపూర్వమైన మార్పు కలిగించింది 18 వ శతాబ్దంలోని ఫ్రెంచి విప్లవం. తిరిగి అంత పరిణామం తెచ్చింది 20 వ శతాబ్దంలోని సోవియట్ విప్లవం. మానవసమాజం స్వేచ్ఛా స్వాతంత్ర్యగమ్యస్థానం వైపు వేసిన ఒక పెద్ద ముందడుగది. ఆనాటి వరకు ప్రపంచంలో 6 వ భాగం జారు చక్రవర్తుల పరిపాలన క్రింద ఒక పెద్ద కారాగారంగా ఉండేది. అనేక జాతులు 'కాలూచేయీ కదపలేని దీనావస్థలో పడి మ్రగ్గుతూ ఉండేవి. సోవియట్ విప్లవం ఈ కారాగార కవాటాలను బ్రద్దలుచేసింది. జాతులకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను ప్రసాదించింది. ఆ ఆరవవంతు ప్రపంచాన్ని సమాన హోదాతో సర్వస్వతంత్రులయిన వివిధ జాతుల కుటుంబంగా మార్చివేసింది. అంతేకాదు. మార్క్సిస్టు సిద్ధాంతం ఇతర సిద్ధాంతాలన్నిటికన్న మేలయినదని ఈ విప్లవం ఆచరణలో రుజువు చేసింది. కమ్యూనిస్టుపార్టీ తద్వ్యతిరేకులందరినీ తలదన్న గలదని ప్రపంచానికి చాటింది.

సోవియట్ యూనియన్ జననం పొందింది 28 ఏళ్ళ క్రితం. నాటినుండి దినదినాభివృద్ధి పొందుతూంది. అభివృద్ధి పొందడమేకాదు. ఆధునిక ప్రపంచంలో సాటిలేని శక్తిగా మొన్నటి యుద్ధజ్వాలల్లోంచి బయటపడింది. నైతిక బలంలో సోవియట్ ప్రజకు సరితూగే వారింకొకరు లేరు. మిలిటరీ శక్తిలో రెడార్మీదే అగ్రతాంబూలం. ఇంత శక్తివంతమైన సోవియట్ యూనియన్ తనపై కయ్యానికి కాలుదువ్వేవారి నందరినీ హతమార్చగలదని రుజువు చేసింది. స్వాతంత్ర్యం కోసం తహతహ లాడుతూన్న ప్రజలందరికీ పట్టుగొమ్మ తానే అని ప్రపంచం చేత గ్రహింపజేసింది సోవియట్.

అజేయమైన శక్తిగా బలపడిన సోవియట్ యూనియన్ అభివృద్ధి విరోధకులకందరికీ సింహ స్వప్నమయింది. ఇదివరకెన్నడూ కనివిని ఎరుగనంతగా పగ్గాలు వదలించి సోవియట్ వ్యతిరేక విషప్రచారం సాగిస్తున్నారు అభివృద్ధి విరోధకులు. ఇది సహజమే.

నవంబరు దినోత్సవంనాడు ఈ విష ప్రచారకులను ప్రజల యెదుట బట్టబయలు చేయడం మా కర్తవ్యం. దీనిని నెరవేరుస్తాం.

శపథం పూనాలి

సోవియట్ ప్రజల ఆదర్శం చూచి మా పార్టీ ఉత్తేజం పొందుతూంది. ఆ ప్రజ నేర్పుతూన్న పాఠాలను సోదర ప్రజల్లో విరివిగా ప్రచారం చేయాలని ఉవ్విళ్లూరుతూంది.

స్వయంనిర్ణయ సూత్రాన్ని జయప్రదంగా అమలుజరపడంవల్ల 20కోట్ల సోవియట్ ప్రజల్లో అచంచలమైన ఐక్యత నెలకొని, అజేయమైనశక్తిగా వారెలా బలపడ్డారో ఈ నవంబరు దినోత్సవంనాడు సోదర ప్రజలందరికీ తిరిగి వివరిస్తాము. భారత ప్రజలందరికి సమానస్వాతంత్ర్యాన్ని చేకూర్చగల సిద్ధాంతాలతో అందరం కూడబలుక్కొని ఐక్యనిర్ణయానికి రాకపోతే మన గతి ఇప్పటిలాగే ఉంటుంది. బ్రిటిష్ సామ్రాజ్యవాద దాసత్వం నుండి మనకు విముక్తి ఉండదు.

ఈ నవంబరు దినోత్సవంనాడు భారత కార్మిక కర్షకవర్గాల చైతన్యాన్ని నూతన స్థాయికి తీసుకుపోతాం. తమ సోవియట్ సోదరుల ఆదర్శాన్ని అనుసరించి తమ కార్మిక, రైతుసంఘాలను బలపరుచుకోమని ఉద్బోధిస్తాము. వ్యక్తుల ఖజానాలను నింపడం కాకుండా, ప్రజల అవసరాలు తీర్చగల ప్రజాస్వామిక ఆర్థికవ్యవస్థను నిర్మించగల ప్రధాన శక్తి ఈ కార్మికకర్షక వర్గాలే. తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చవలసిందని ఈ నవంబరు దినోత్సవంనాడు వారిని కర్తవ్యోన్ముఖులను చేస్తాము.

పరాన్నభుక్కులైన జమీందారులను, దురాశాపరులైన తిండిదొంగలను తమ గ్రామసీమలో నిలువ నీడలేకుండా చేస్తామని చైతన్యవంతులైన రైతులు శపథం బూనేలా చేస్తాము.

ప్రజాపరమైన భూములతో, అందరికి సరిపడే ఫలసాయంతో, వైద్యశాలలు వైజ్ఞానిక సంస్థలు పాఠశాలలతో విరాజిల్లే నూతన గ్రామనిర్మాణానికా రైతు నడుం బిగించేలా చేస్తాము.

చైతన్యవంతులైన కార్మికులు దొంగ వ్యాపారుల, దురాశాపరుల ఆటలను అరికట్టేలా చేస్తాము. దేశమంతటా పరిశ్రమలను నెలకొల్పాలనీ, ప్రధానపరిశ్రమలను జాతిపరం చేయాలని తాము ముందు నిలబడి ఆందోళన సాగించేలా వారి చేత శపథంచేయిస్తాము.

పరిశ్రమలను తక్షణం అభివృద్ధి చేయడానికి, ప్రజల జీవితావసరాలు ఎంతగానో పెరిగిన ఈరోజుల్లో కూడా పరిశ్రమలను అరికట్టి, నిరుద్యోగాన్ని పెంచజూచే స్వార్థపరులకుతంత్రాలను భగ్నంచేయడానికి, ప్రతి ట్రేడుయూనియన్‌నుంచీ నిర్మాణాత్మకమైన సూచనలు వచ్చేలా కృషి చేస్తాము.

జాతీయ పునర్నిర్మాణం, జాతిమైక్యత- ఈనాడు మన దేశంయొక్క ముఖ్యావసరాలు ఈరెండూను. జాతీయోద్యమానికి ప్రధానమైన సమస్యలివి. ఈరెండిటి విషయంలో కార్మిక, కర్షకవర్గాలు నిర్వహించగల నిర్మాణాత్మకమైన పాత్ర ఎంతోఉంది.' దీనిని జయప్రదంగా నిర్వహించడానికి ఈనవంబరు దినోత్సవంనాడు భారతకార్మిక కర్షకయోధులు దీక్షబూనేలా కృషిచేస్తాం.

ఈ నవంబరు 7 వ తేదీ ప్రపంచ శ్రామికవర్గాలకు పవిత్రదినం. ఆనాడు పార్టీ యూనిట్లన్నీ బ్రహ్మాండమైన ప్రజా సమీకరణలు, వైజ్ఞానికోత్సవాలు జరపాలి. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం, ప్రజలకు ప్రజాస్వామిక హక్కులు సాధించడానికి, చివరకు సామ్యవాద వ్యవస్థను స్థాపించడానికి దృఢ విశ్వాసంతో, విప్లవోద్వేగంతో తిరిగి ఆనాడు శపథం పూనాలి.

— పి. సి. జోషి

భారత జాతీయ సైన్యం

విచారించే హక్కు- బ్రిటిష్‌ప్రభుత్వానికి లేదు

జపాను సేనలు మలయా, బర్మాలను స్వాధీనం చేసుకొని ఇండియా సరిహద్దుల్లో చొరబడ్డానికి సిద్ధంగా ఉన్నప్పుడు, సుభాష్ చంద్రబోసు నాయకత్వంక్రింద భారత జాతీయ సైన్యం ఏర్పడింది. మిత్రసేనలతో యీ సైన్యం అనేక పోరాటాలు చేసింది. చివరకు బర్మా మలయాలు తిరిగిమిత్రరాజ్యాలకు వశమయాక ఈసైనికులూ వారి సైన్యాధికారులూ అరెస్టు చేయబడ్డారు.

ఇండియా ప్రభుత్వం వీరి నాయకుల్ని యుద్ధనేరస్థులుగా పరిగణించి, విచారణ చేయబోతూంది. సైనికులందరినీ కాకుండా, అధికారుల్ని మాత్రమే విచారణ చేయబోతున్నామనీ, యితరుల్ని విడిచిపెడుతున్నామనీ, ఎంతో దయతో ప్రవర్తిస్తూన్నట్లు ఒక ప్రకటన చేసింది.

వీరు గొప్ప త్యాగాలుచేసిన భారత స్వాతంత్ర్య వీరులంటూ కాంగ్రెసునాయకులు బ్రహ్మరథం పడుతున్నారు. జాతీయ పత్రికలు స్తోత్రపాఠాలు కురిపిస్తున్నాయి.

సామ్రాజ్యవాదులొక వైపున న్యాయశాస్త్రం సాకుతో తమ నిరంకుశ విధానాన్ని కప్పిపుచ్చుకొంటూంటే, మరోవైపున జాతీయ పత్రికలు సంకుచితమైన ధోరణిలో, కేవలం బ్రిటిషు వ్యతిరేకతకు మాత్రమే ప్రాధాన్యత నిస్తున్నాయి. నిజమైన ప్రజాభిప్రాయాన్ని అవి చిత్రించడంలేదు.

భారత జాతీయసైన్యం విషయంలో సరియైన నిర్ణయానికి రావాలంటే, మనమొక ప్రశ్నకు జవాబు తెలుసుకోవాలి : ఈసైన్యం నిజంగా స్వాతంత్ర్య సైన్యమేనా ? ఫాసిస్టు జపానుతో చేతులు కలపడంవల్ల మనదేశానికి స్వరాజ్యం వచ్చియుండేదా ? దీన్ని నిర్మించి పోషించినది జపాను సామ్రాజ్యవాదులే ఐనప్పుడు, ఇది జయించి యున్నట్లయితే, మన నెత్తిమీద యీ రోజున వారేగదా అధికారం చెలాయిస్తూ ఉండేవారు !

జాతీయ సాంప్రదాయాలకు విరుద్ధం

బ్రిటిష్ ప్రభుత్వం యెడల మనకెంతైనా క్రోధం ఉండవచ్చు. కాని, మన జాతీయోద్యమంయొక్క సాంప్రదాయాలకు విరుద్ధంగా మరొక సామ్రాజ్యవాద దేశానికి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని, సహాయం చేయడం కూడని పని. అట్టివిధాన మవలంబించడంవల్ల స్వరాజ్యం లభిస్తుందనుకోవడం వెర్రితనం. బ్రిటిష్ నిరంకుశాధికారుల నిర్బంధ విధానానికి గురియైన మన సోదర దేశీయుల్ని రక్షించడం మన కర్తవ్యం. కాని, మన జాతీయోద్యమంయొక్క ప్రజాస్వామ్య సాంప్రదాయాలతో ఎట్టి సామ్యంలేని ఫాసిస్టు[illegible] స్వాతంత్ర్యవీరులంటూ స్తుతించడం సరికాదు. మన (మిగతా 12 వ పేజీలో)

సంపాదకీయం

రాజకీయనిర్బంధితుల విడుదల

యుద్ధం ముగిసి చాలాకాలమయింది. వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు విడుదల అయ్యారు. కేంద్రానికి, రాష్ట్రాలకు శాసనసభల ఎన్నికల కోలాహలం ప్రారంభమయింది.

కాని ప్రభుత్వం యింకా అనేకమంది రాజకీయఖైదీలను నిర్బంధంనుంచి వదలలేదు. మన రాష్ట్రంలో అలీపూరు క్యాంపుజైలులో కొన్ని వందలమంది దేశభక్తులు శిక్ష ననుభవించుతున్నారు. వీరంతా 1942 ఆగస్టు ఘటనలలో శిక్షించబడినవారు. నాటి పరిస్థితులు ఎన్నడో మారిపోయాయి. నూతనశకం ప్రారంభమయింది. ఇలాంటి సమయంలో ప్రభుత్వం పై రాజకీయ ఖైదీలను విడుదల చేయకపోవడం నిరంకుశత్వం. ప్రజాభిప్రాయాన్ని తృణీకరించడం అవుతుంది.

ఇలాగే దేశసేవకులు, ప్రజానాయకులపై జారీచేయబడిన వారంట్లను ప్రభుత్వం రద్దుచేయలేదు. ఆంధ్రులకు కామ్రేడ్ కొరపాటి పట్టాభిరామయ్య పరిచితుడు. తూర్పుగోదావరిలో రైతులలోనూ, కూలీలలోనూ పేరెన్నికగాంచిన ప్రజాసేవకుడు. ఇంకా మలబారులో కామ్రేడ్ ఎ. కే. గోపాలన్ వగైరా ప్రజాసేవకులపై వారంట్లు వున్నాయి. వీటిని మద్రాసు ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలి.

మలబారులోని మొరాజా, మత్తనూరు కేసులలో యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్ష విధించబడిన 16 మంది కమ్యూనిస్టు దేశభక్తులు, ప్రజాసేవకులు జైళ్ళలో మ్రగ్గుతున్నారు. వీరందరిని ప్రభుత్వం వెంటనే విడుదలచేయాలి. అలాగే కోర్టులచే శిక్షించబడి పోలీసులకు దొరకని వడారి మల్లారావు (పశ్చిమ గోదావరి) లాంటివారున్నారు. వీరి శిక్షలను కూడ ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలి.

ప్రజలందరూ పై దేశభక్తుల విడుదలకొరకు ఆందోళన చేయాలి. జైళ్ళలోను, నిర్బంధంలోను మ్రగ్గుతున్న అక్రామేద్పు బయటనున్న మన మధ్యకువచ్చి ప్రజాసేవచేసే అవకాశం కలుగజేయాలి. బయటవున్న ప్రజాసేవకులందరం, రాజకీయ పార్టీలన్నీ కలిసి పూనుకుంటే యీ రాజకీయ బందీల విడుదల సులభమైనదే. అందుకు కృషిచేయాలని ప్రజలందరికి మనవి చేస్తున్నాము.

అసత్య ప్రకటన

22—10—45 తేదీని ఆంధ్రపత్రికలో 4వ పేజీలో "కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా అనే శీర్షికతో పడిన స్టేటుమెంటు పచ్చి అసత్యం. అందులో స్టేటుమెంటు ఇచ్చిన శ్రీ యం. నరసింహంగారు కమ్యూనిస్టుపార్టీ సభ్యులుకారు. వారిది మా తాలూకాయే కాను పార్టీ సభ్యులు కానప్పుడు ఏ విధంగా పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇస్తున్నారో అర్థం కావటంలేదు. ప్రజలను మభ్యపెట్టడానికి ఇటువంటి అసత్య ప్రకటనలు చేస్తూ యుంటారనుకుంటాను.

— పేరేప మృత్యుంజయుడు,
(నర్సాపూర్ తాలూకా పార్టీ ఆర్గనైజరు)

నెల్లూరుజిల్లా రైతుసంఘ సమావేశం

నెల్లూరుజిల్లా రైతుసంఘ జనరల్‌బాడీ మీటింగు ఇదివరకు ప్రకటించబడినట్లు 20—10—45 తేదీన జరుగదు.

4—11—45 తేదీ సాయంత్రం 3 గంటలకు జిల్లా రైతుసంఘ కార్యాలయములో జరుగును.

బి. శంకరయ్య,
కార్యదర్శి, నెల్లూరుజిల్లా రైతుసంఘం.

ఫ్రాన్సులో ఎన్నికల ఫలితం

మొన్న ఫ్రాన్సులో ఎన్నికలు జరిగాయి. ఫ్రాన్సుకే కాదు, యావత్తు ప్రపంచానికి ఈ ఎన్నికల ఫలితం అతి ప్రధానమయింది. ఎందువల్లనంటే - ఈనాడు పశ్చిమయూరపుని, అమెరికాను కలిపి సోవియట్ ప్రతికూల కూటమిగా తయారుచేయడానికి కుట్రలుసాగుతున్నాయి. వీటిలో అమెరికాది నాయకత్వం, ఫ్రాన్సుది చాలకీలకస్థానం. ఫ్రాన్సులో అభివృద్ధి నిరోధకశక్తులది పైచేయి అయినట్లయితే యీ కుట్రలు చాలదూరం పోతాయి. యూరప్‌లోనే కాకుండా ఆసియాలో కూడా సామ్రాజ్యవాద కుతంత్రాలకు అవకాశం చిక్కుతుంది. అభివృద్ధికర శక్తులు నెగ్గినట్లయితే యీ కుట్రలు భగ్నంకాగలవు; యూరప్‌లో ప్రజాస్వామ్యము, శాంతి సుస్థిరంగా నెలకొనగలవు. అదో, ఇదో తేల్పవలసినపని ఈ ఎన్నికలపై పడింది.

ఈ ఎన్నికల్లో విశేషం ఏమంటే - ప్రతి వోటరు మూడు విషయాలను గురించి వోటుచేయాలి. ఒకటి తాను బలపరచే అభ్యర్థిని గురించి, రెండవది, కొత్తగా ఎన్నుకొనబడే అసెంబ్లీ రాజ్యాంగ చట్టాన్ని నిర్ణయించే కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీగా ఉండాలా; లేకమునుపటిలాగా "ప్రతినిధుల సభ" గానే ఉండాలా అన్న విషయాన్ని గురించి. కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీగానే ఉండాలి అన్నట్లయితే, దానికి సర్వాధికారాలు ఉండాలా, లేక కొద్ది అధికారాలు మాత్రమే ఉండాలా అనే విషయం మూడవది.

అత్యధిక సంఖ్యాకులు కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీయే కావాలని వోటు చేశారు. మూడవ విషయంలో అసెంబ్లీకి కొద్ది అధికారాలు మాత్రమే ఉండాలన్నదే కొద్దిమెజారిటీతో నెగ్గింది. ఈ విషయంలో డిగాల్, సోషలిస్టుపార్టీ కూటమే గెలిచింది. ఇక అభ్యర్థుల విషయం.

151 కమ్యూనిస్టు అభ్యర్థులు గెలిచారు. డిగాల్‌ను బలపరచే క్రిస్టియన్ డెమాక్రట్లు 142; సోషలిస్టులు 139; ఇతర పార్టీలు 99.

కొత్త అసెంబ్లీలో కమ్యూనిస్టులే పెద్దపార్టీ. ప్రస్తుత ఫ్రెంచి ఎన్నికల విధానం అభివృద్ధి నిరోధక పక్షాలకే అనుకూలంగా ఉన్నప్పటికి కమ్యూనిస్టులు ఇంత అఖండ విజయం పొందారంటే ఫ్రెంచిజనసామాన్యంలో వారికెంత బలం ఉందో స్పష్టమవుతుంది. ఈ కమ్యూనిస్టు ప్రతినిధులకు, సోషలిస్టు ప్రతినిధులకు ఏకీభావం కుదిరినట్లయితే ఇక వారి నెదిరించగల శక్తి ఫ్రాన్సులో ఉండదు.

ఇక తేలవలసిన విషయ మేమిటి?

సోషలిస్టులు కమ్యూనిస్టులతోను, క్రిస్టియన్ డెమాక్రట్లలోని అభివృద్ధి కాముకులతోను కలిసి నూతన ఫ్రాన్సును నిర్మించడానికి; సోవియట్‌తోను, పడమటి దేశాల ప్రజలతోను కలిసి శాంతిని కాపాడటానికి కృషిచేస్తారా? లేక సోవియట్ వ్యతిరేక, సామ్రాజ్యవాద వర్గాలతోకలిసి పోతారా? ఈ సమస్యపై ఫ్రాన్సు యొక్క, యూరప్ యొక్క భవిష్యత్తు ఆధారపడివుంది.

"క్రిస్టియన్ డెమాక్రటిక్ పార్టీ" ఇప్పటికే అభివృద్ధి నిరోధక మతగురువులకు, పిరికెత్తిపోయిన పారిశ్రామిక పెట్టుబడి దారులకు నిలయంగా ఉంది. రాను రాను సామ్రాజ్యవిపాసులకు, సోవియట్ వ్యతిరేక కుట్రదారులకు కంచుకోటగా తయారయ్యే సూచనలున్నాయి. ఈ పార్టీని, సోషలిస్టు పార్టీని ఒక కూటమిగాచేసి, వాటి అండతో తాను అధికారం చెలాయించడానికి డిగాల్ ప్రయత్నిస్తున్నారు. సోషలిస్టుపార్టీ నాయకుడైన బ్లుమ్ కమ్యూనిస్టులను మినహాయించి ఏర్పరిచే ప్రభుత్వంలో తాము పాల్గొనమని ఒకవైపు చెబుతూ, మరోవైపు క్రిస్టియన్ డెమాక్రట్లను మినహాయించడాని క్కూడా తాను ఒప్పుకోనని చెబుతున్నారు.

సోషలిస్టు - కమ్యూనిస్టు ఐక్యతకోసం కమ్యూనిస్టులు కృషిచేస్తున్నారు. సోషలిస్టుపార్టీ సభ్యుల్లో కమ్యూనిస్టు సానుభూతి చాలావుంది. వీరెంతవరకు తమ నాయకులపై ఒత్తిడితెస్తారో అనే విషయంపై భవిష్యత్తు ఆధారపడివుంది.

(పీపుల్స్‌వార్ నుండి)

ఏజంట్లకు విజ్ఞప్తి

కామ్రేడ్స్,

మీరుదినపత్రికకు అనుమతివచ్చిన సంగతి చూచేవుంటారు. మీ బాకీలు వెంటనే చెల్లించాలి. లేకపోతే దినపత్రిక యేజన్సీలు ఇవ్వటము అసాధ్యమవుతుంది. నవంబరు మొదటివారములోగా మీ బాకీలన్నీ పూర్తిగా చెల్లించాలి. లేకపోతే 3 వ వారం పేపరులో చెల్లించనివారి పేర్లు బ్లాక్ లిస్టులో ప్రకటించవలసి వస్తుంది.

— మేనేజరు.

(12వ పేజీ తరువాయి)ర్మాణ కార్యక్రమంలో వారిసహకారాన్ని తీసుకొని యుండేది.

ఏయే జైళ్ళలో భారత జాతీయ సైనికులు నిర్బంధింపబడి యున్నారో, అక్కడికివెళ్ళి ఇంటర్వ్యూ చేయడానికి ప్రభుత్వం పత్రికా విలేఖరులకు, ప్రజానాయకులకు అవకాశం కల్పించవలెనిందిగా మా పార్టీ విజ్ఞప్తి చేస్తోంది.

ఈ సైన్యంలో పనిచేసినవారందరినీ, వారి నాయకులతో సహా, వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి.

వారిని ఇప్పుడు శిక్షించడం అంటే, కసితో క్రూరంగా ప్రవర్తించడమన్నమాట. అలా చేస్తే, అన్ని పార్టీలకు చెందిన ప్రజలు బ్రిటన్‌వల్ల మరింత క్రోధావేశులౌతారు. మన బానిసత్వాన్ని జ్ఞాపకం చేసే పనులు బ్రిటిష్ ప్రభుత్వం చేసినకొద్దీ భారతీయ హృదయంలో వ్యధ ఎక్కువౌతుంది. ఇందువల్ల బ్రిటన్ - భారత దేశాలమధ్య ద్వేషం మరింత హెచ్చుతుంది.

వీరిలో అధిక సంఖ్యాకులు రైతుయువకులు. వీరి నైతిక ఆశయాలు, సంఘ చైతన్యం మొదట బ్రిటిష్ పాలకవర్గం దెబ్బతిన్నాయి; తరవాత జపాన్ "శిక్షణ" క్రింద నాశనమయాయి. వీరి అధికారులలో కొందరికి అభివృద్ధి నిరోధకమైన ఫాసిస్టుభావాలు నాటుకున్నాయి. మిగిలినవారు బ్రిటిష్ సామ్రాజ్యవాదం యెడల గల ద్వేషంకొద్దీ అనేక కృూరకృత్యాలు చేసినా, యుద్ధంవల్లఏర్పడిన అసాధారణ పరిస్థితుల్లో అవి తప్పనిసరి అనిభావించారు. వీరంతా దేశభక్తిగల మధ్యతరగతి యువకులు. వీరిలో ఫాసిస్టుభావాలు జీర్ణించాయని చెప్పడానికి వీల్లేదు. తప్పుమార్గం పట్టిన దేశభక్తులనే వీరిని పిలుస్తాం.

ఇన్ని తరహాలవారున్నారు. భారతజాతీయ సైన్యంలో. వీరంతా భారతస్వాతంత్ర్యయోధులంటూ స్తోత్రపాఠాలు చదివించడంమాని, వారందరి విడుదలకు మనమంతా తీవ్రంగా పనిచేదాం. వారివారి గ్రామాలకు తిరిగివెళ్ళివివిధ వృత్తులలో పనిచేసుకునేలా వసతులుకల్పిద్దాం. ఏ ప్రజలనుంచి వారు వచ్చారో,ఆ ప్రజలమధ్యకు వారినితిరిగి తీసుకువెళ్దాం.

వారిని భారతస్వాతంత్ర్య సైనికులుగాచేయడానికి ఇదే సరియైన పద్ధతి.

— 'పీపుల్సువార్' నుండి

'ప్రజాశక్తి' విజయం

కంభంపాటి సత్యనారాయణ,
(జాయింట్)

"ప్రజాశక్తి" దినపత్రికకు అనుమతి వచ్చిందా? ఎప్పుడు వస్తుంది? ఇంకా ఎంతకాలం పడుతుంది? ఇతర వ్యక్తులకు అనేకమందికి అనుమతి యిచ్చినా ప్రభుత్వం మన కెందుకివ్వటంలేదు"? — ఈ విధంగా అనేకవేలమంది ప్రశ్నిస్తూ వచ్చారు. అభివృద్ధిని కోరే ఆంధ్రప్రజలు, ఆంధ్ర ప్రజాసంఘాలన్నీ "ప్రజాశక్తి" దినపత్రిక కావాలని మనసారా ఆశించారు. అనుమతికొరకు ఎదురుచూశారు.

చివరికి, ఆంధ్రప్రజల ఆందోళన ఫలితంగా, దినపత్రికకు అనుమతి వచ్చింది. సాధ్యమైనంత త్వరలో దినపత్రికను ఆంధ్రప్రజలకు అందజేయగలమని ఆశిస్తున్నాం.

అయితే దినపత్రికకు అనుమతి ఎలా వచ్చింది? అని తెలుసుకోవాలనే కుతూహలం పత్రికను కోరిన ప్రతివారికి ఉండడం సహజం.

పోరాటం లేకుండా ప్రజాహక్కు లేవీరావు. దినపత్రిక విషయం గూడా ఒక పోరాటం అయింది. పట్టుదలతో సాగించే ప్రజాపోరాటాలన్నీ విజయం పొందకతప్పదు. దినపత్రిక విషయంలో గూడా ఈవిధంగానే విజయాన్ని సాధించాం.

ఆందోళన ప్రారంభం

దినపత్రికకోసం మొదటిదరఖాస్తు 1944 జనవరిలో పెట్టాం.

అప్పటికే దినపత్రిక ఆంధ్ర ప్రజలందరికీ ఒక నిత్యజీవిత అవసరమయింది

ఫలితం

శ్రామికులు తమ చెమట నోడిచి
కాభితార్థములిచ్చు తోటను
ప్రేమగా పోషించిరంతగ
ఫెరిగె నేటికి సోదరా

కండ్ల కింపుగ పూచికాయుచు
పండ్లొసంగెను తోట ప్రజలకు
పండ్ల రుచి చవిజూచి వారలు
బలము గూర్చిరి సోదరా

దినదినంబొక రీతి వర్ధిలు
వన్నె పెంపునుజూచి వైరుల
కనులు గుట్టెనొ యేమొ వారరి
కట్ట జూచిరి సోదరా

అనలు పేయుచు పెరుగుతోటకు
ధనం సంపద ప్రజాశక్తియే
ధనికవాదం బాపజాలదు
మన బలంబును సోదరా

వారవారము పండ్లొసంగుచు
పేరుగాంచిన నీదు వాటిక
వారమేమిటి? ప్రతిదినంబిక
ఫలము లొసగును సోదరా

బలము నెంతగ తోటకిత్తువొ
ఫలితమంతగ నిచ్చు నీకది
గెలుపునీదే సాగిరమ్మిక
కలసి ముందుకు సోదరా.

— సుంకర సత్యనారాయణ

ఆంధ్ర రాష్ట్రంలో బలపడుతున్న ఆంధ్రప్రజాఉద్యమాలకు వ్యతిరేకంగా ఇతర పత్రికలన్నీ తయారైనయి. ఆంధ్రప్రజా హక్కులను (రైతు, కూలి, విద్యార్థి, మహిళ యువజన....) ప్రకటించకపోవటమే గాక, వ్యతిరేకప్రచారంగూడా జోరుగా సాగిస్తున్నాయి ఇతర పత్రికలు.

కేవలం ఆంధ్రప్రజాసామాన్యాన్నంతను వారివారి హక్కులద్వారా సమీకరించి, స్వాతంత్ర్య పోరాటాన్ని బలపరచుటకై 'ప్రజాశక్తి' ప్రారంభమయింది. పల్లెపల్లెలలో ప్రజా చైతన్యాన్ని వృద్ధిచేసింది. సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతూంది. వైజ్ఞానిక అభివృద్ధికై నూతన సాహిత్యాన్ని, 15000 పేజీలు గల 167 గ్రంథాలను స్వల్పకాలంలో ప్రకటించింది. అయితేనేం? కేవలం ఆంధ్రప్రజాహితానికై కృషిచేసే ఆంధ్ర ప్రజా దినపత్రిక ఇప్పటివరకూలేదు. అందువల్ల "ప్రజాశక్తి" దినపత్రికగా మారాలి.

ఆంధ్రరాష్ట్ర మంతటా విస్తరించిబాహాళ్యంగా అభివృద్ధి అవుతున్న వివిధ ప్రజాఉద్యమాలను సమన్వయం చేయాలంటే దినపత్రిక అవసరం.

ఈ అభిప్రాయంతో మొదటి దరఖాస్తు పెట్టాం. (21-1-44)

కాని మద్రాసుప్రభుత్వం దరఖాస్తును త్రోసివేసింది. అనుమతినిచ్చే విషయం కేంద్ర ప్రభుత్వానిదే - అని జవాబిచ్చింది.

రెండవ దరఖాస్తు

రెండవ దరఖాస్తు 4-4-45 తేదీన రాష్ట్ర ప్రభుత్వంద్వారా కేంద్రప్రభుత్వానికి పెట్టాం.

రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంలేనిదే కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయదు సాధారణంగా. కమ్యూనిస్టుపార్టీ విషయంలో అసలేచేయదు. ఈ విషయం దినపత్రికకు చేసిన పోరాటమే రుజువు చేస్తోంది.

అయితే 2 వ దరఖాస్తుకు గూడా మద్రాస్ ప్రభుత్వం కదలలేదు.

దినపత్రిక అవసరాన్ని గురించి వాదించాం. ప్రక్కనే ఉన్న తమిళులకు 7 దినపత్రికలు ఉండగా, 3 కోట్ల ఆంధ్ర ప్రజలకు ఆంధ్ర జిల్లాలనుంచి ఒక్క పత్రిక గూడ లేకపోవటం; ఇతర రాజకీయ పార్టీలన్నిటికి పత్రికలు ఉండగా కమ్యూనిస్టు పార్టీకి మన దేశంలో ఒక దినపత్రిక కూడా లేకపోవటం పత్రికా స్వాతంత్ర్యానికే విరుద్ధం. నూతన పత్రికలఅనుమతి విషయంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి కౌన్సిల్ అఫ్ స్టేట్‌లో నిర్వచించిన పాలసీ మన కోర్కెకు ఎలా అనుకూలమో ఉదహరించాం. ఇతరపత్రికల వలె వ్యక్తులలాభంకొరకై గాక, ప్రజాసేవయే మన ఆశయం అని వివరించాం. ప్రజాశక్తి ఆంధ్రప్రజల సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యలను పరిష్కరించుటకు ఎలా సహాయపడుతుందో స్పష్టపరిచాం. ఆంధ్రప్రజల సారస్వతవైజ్ఞానిక అభివృద్ధికిఎలాతోడ్పడుతున్నదీ చెప్పాం.

ఎన్ని చెప్పినా లాభంలేక పోయింది.

దినపత్రిక దరఖాస్తును బలపరుస్తూ ప్రజాసంఘాలు, ఆంధ్రపెద్దలు 300 మెమోరాండములు, టెలిగ్రాములు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు పంపించారు. కాని, రాష్ట్రప్రభుత్వం కదలలేదు. కేంద్రప్రభుత్వమూ కదలలేదు. పోనీ వారపత్రికకు కాగితం కోటానైనా హెచ్చించమని కోరాం. దానికినిరాకరించారు.

కాగితపు నిల్వలు సరిగా లేవని ఒకవైపు చెబుతూనే, మరొకవైపు 3 గురు వ్యక్తులకు (మోదల్ల కృష్ణమూర్తి, తిరుమలరావు చావలి నాగేశ్వరరావు గార్లకు) అనుమతులు ఇచ్చారు. ప్రజా ఆందోళనకు, దినపత్రిక నిధి వసూళ్లుగూడా ప్రారంభించి, పన్నెండు మవుతున్న ఒక సంస్థయొక్క దరఖాస్తు త్రోసివేస్తూ, వ్యక్తులు కొంతమందికి అనుమతి ఇచ్చిందంటే, కమ్యూనిస్టుపార్టీపట్ల ప్రభుత్వ పాలసీ ఎంత వ్యతిరేకంగా ఉందో స్పష్టమయింది.

మూడవ దరఖాస్తు

కాని "ప్రజాశక్తి" చదువరులు, అభిమానులు పట్టుదలతో నిధి వసూళ్ళను కొనసాగించారు. ఆందోళన సాగుతూనేవచ్చింది. ప్రజావాంఛను త్రోసివేస్తే, ప్రజల పట్టుదల హెచ్చటం సహజం. నిరాకాలు, వాగ్దానాలు వేలు దాటినయి. ప్రజా ఆందును రుజువు చేయుటకై పత్రికలలో వారం వారం వసూళ్లు ప్రకటిస్తూవచ్చాం.

పత్రికను ప్రారంభించడానికి కావలసిన సన్నాహాలతోపాటు కొత్త దరఖాస్తును 23—7—45 న పంపించాం. మద్రాసు ప్రభుత్వ అధికార్లను కలుసుకుని, వారి అసమ్మతికి కారణం అడిగాం. కోటా అనుమతులను పొంది కొన్ని నెలలు గడిచిపోయినా, ఇంకాప్రారంభించలేని వ్యక్తులకూ ఒక రాష్ట్ర సంస్థకూగలభేదం చూపెట్టాం. దేశభవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల సందర్భములో ప్రజాపత్రిక అయిన "ప్రజాశక్తి" పాత్రను వివరించాం. కాని ప్రయోజనంలేకపోయింది. ఎన్నికలలో అన్ని పక్షాలవారికి సమాన స్వాతంత్ర్యం, స్వేచ్ఛగలదని ప్రకటించే ప్రభుత్వం ఆచరణలో కమ్యూనిస్టుపార్టీ విషయంలో వేరుగా తయారైంది.

బెజవాడ, గుంటూరు, మద్రాసు పట్టణాల నుంచి "ప్రజాశక్తి" చేసే ప్రజాసేవను గుర్తించిన పెద్దమనుష్యులు, ప్లీడర్లు - డాక్టర్లు 10 మంది మద్రాసు ప్రభుత్వ ఎడ్వైజర్లవద్దకు రాయబారం వెళ్లారు. మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తామంది.

చివరకి 3 వ దరఖాస్తుమగూడా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని తెలిసింది. ఈ రెండు ప్రభుత్వాలమధ్య మన దరఖాస్తులన్నీ తిరిగి తిరిగి, సుడిగుండంలో పడిపోయినయి.

నాలుగవ దరఖాస్తు

మరొకటి 19—10—45 తేదీన - చివరి దరఖాస్తు పెట్టాం.

కమ్యూనిస్టుపార్టీ యెడల బ్రిటిషుప్రభుత్వం యొక్క వైఖరి ఏమిటో రుజువు చేస్తోంది దినపత్రికై జరిగిన మన పోరాటం గూడా. బ్రిటిషు ప్రభుత్వంతో కమ్యూనిస్టులు చేరిపోయారని వాదించేవారికి ఇది మరొకపాఠం - నేర్చుకోవాలనుకుంటే.

4 వ దరఖాస్తునాటికి ప్రజావత్తిడి, దినపత్రిక వసూళ్ళు పెరిగిపోయినయి. కార్యరూపంలో దినపత్రిక సర్వసన్నాహాలుప్రదర్శించాం. ఎన్నికలలో పత్రికా స్వాతంత్ర్యాన్ని గుర్తించకపోవుటఅన్యాయమని వెల్లడిచేశాం.

ప్రభాతగీతం

చిమ్మచీకటి చీల్చుకొనిని
క్రమ్ము క్రమ్మిన కాంతి[illegible]
పీడిత ప్రజ హృదయాలలో
దివ్వెనెత్తర సోదరా।

ప్రజల శక్తికి ఎదురులేదని
ద్రోహకుల స్వార్థమ్ము లేదని
కాని శ్రామికులన్నహక్కుని
బయటపెట్టర సోదరా।

ప్రపంచములో ప్రజాశక్తుల
పాలనకు విత్తులను చల్లిన
ఆ శుభోదయ హర్షగీతి
లాలపింపర సోదరా।

— [illegible]

ఇక లొంగక తప్పిందికాదు ప్రభుత్వానికి. దినపత్రికకు అనుమతి వచ్చింది.

దినపత్రికవచ్చిందంటే, సంతోషించినవారు అసంఖ్యాకులు. ప్రజలను పీడించే దోపిడీ వ్యాపారులకు, ప్రజాఉద్యమాలను సహించలేని ప్రజా శత్రువులకు, ఈ వార్త బల్లెపు పోటుగా తయారైంది.

ప్రజావిజయం ఏదైనాసరే ప్రజాశత్రువులకు తలనొప్పి కల్గిస్తుంది; దినపత్రిక వచ్చిందన్నా అంతే. వచ్చింతరువాత, ఏంచేయుందాబూ? అని అదుర్దా బయలుదేరింది.

4వ గుంటూరు జిల్లా వ్యవసాయకూలీ మహాసభ, కొల్లూరు

నవంబరు 11, 12 తేదీలలో

●

ప్రారంభకులు :
శ్రీ అల్లూరి సత్యనారాయణగారు

అధ్యక్షులు :
శ్రీ నూతలపాటి జోసెఫ్ బి. ఏ. గారు

జండా ప్రతిష్ఠాపకులు :
శ్రీ యల్. బి. గంగాధరరావుగారు

ఉపన్యాసకులు :
మాకినేని బసవపున్నయ్య,
కాటోతు రామస్వామిగార్లు

కార్యక్రమం

11 వ తేదీ సాయంత్రం :
- 4 — 5½ గంటలకు ఊరేగింపు
- 5½ — 6 .. జండాప్రతిష్ఠాపన
- 6 — 8½ .. బహిరంగసభ
- 8½—10½ .. భోజనం
- 10½ — .. వైజ్ఞానికకార్యక్రమం

12 వ తేదీ సాయంత్రం :
- 2 గంటలనుండి విషయనిర్ణయసభ

అధికారుల అక్రమాలు

అనకాపల్లి తాలూకాలో (విశాఖ జిల్లా) అంబుంపాలెం, బల్లిపాలెం, నారపాడు అనే గ్రామాలకు కరణం మిరియాల సుబ్బారావు. ఆ గ్రామాల పంటచెరువులకు 25 సంవత్సరాలుగా మరమ్మత్తులు లేనందున, పంటలు సరిగా పండటంలేదు. అట్టి కొరతగ్రామాలలో సహకారం రైతు 11 10 పుందాల ధాన్యం 10 రూపాయల ఎగదు వసూలు చేశాడు. కరణం. ధాన్యానికి డబ్బుయిస్తానని వాగ్దానం చేసియిప్పటికింకా ఇవ్వలేదు. (14-10-45). ఈ చర్యలన్నీ ప్రభుత్వ ధాన్య సేకరణ స్కీముకి వ్యతిరేకం.

ఈ సంవత్సరం గంటి, చోడి మొదలైన మెరకపంటలు, పెన్నతుఫానులో ఉన్నప్పుడు వర్షం పడుటచేత, దెబ్బతిన్నాయి. కాని కరణంమాత్రం తన లంచగొండితనాన్ని విడువలేదు. రైతు ఎన్నిరకాల దినుసులు పండిస్తే, అన్నిరకాలలోనూ కిస్తుమట్టి మామూలు యివ్వాలి. ఉదాహరణకు, బల్లిపాలెంలో ఒక హరిజనుడు ఉన్నాడు. అతను సంవత్సరానికి రు. 25 లు పన్ను చెల్లిస్తున్నాడు. అతను కరణానికి 25 శేర్ల గంటెలు, 25 శేర్ల రాగులు, 25 శేర్ల ధాన్యం యివ్వాలి:

ఈ అక్రమాలను 10-10-45 వ తేదీని రైతుసంఘ యాజమాన్యాన జరిగిన బహిరంగ సభలో రైతువర్గాల్లు తీవ్రంగా నిరసించి తీర్మానాలు చేశారు. మరునాడు కరణాన్ని రప్పించి, ఇ.ధి.గి.తే యికమీదట అలాంటిఅక్రమాలుచేయనని వాగ్దానంచేశాడు.

దగ్గరవున్న స్టాకులను రైతుల నెత్తిపై రుద్దటానికి, కాలంగాని కాలంలో, పంద్రైకినే యిస్తామంటున్నారు. అనేకచోట్ల అప్పులు చేసి పండికొనుక్కున్న పేదరైతులు ఆందోళన పడుతున్నారు. సీజనులో అందజేయక పోవడమే మొదటిరకం దివాళాకోరు పద్ధతి. కాలంగాని కాలంలో దబ్బురూపకంలో అప్పులు యివ్వక పండే తినితెగ్గాలనడం రెండో మోసం. ఇప్పుడైనా వ్యవసాయశాఖవారు మేల్కొని డబ్బురూపంలో అప్పులు యిచ్చి, పేదరైతుల ఆందోళనకు సమాధానం చెప్పాలని తెనాలి తాలూకా రైతుసంఘాధ్యక్షులు రావి అమ్మయ్యగారు కోరుతున్నారు

తెనాలి వ్యవసాయశాఖవారి మోసం

[illegible]

ఏజన్సీ రైతుల యిబ్బందులు

తూర్పుగోదావరిజిల్లా చోడవరం తాలూకాలో ఏజన్సీ రైతులు అనేక తరాలనుంచి సంవత్సరాని కొకసారిగాని, రెండు సంవత్సరాల కొకసారిగాని, జొన్న, మొక్కజొన్న మొదలైన పంటలు పండించుకొని బ్రతుకుతున్నారు. అలా పండించుకున్న భూమి ఒకటి రెండు సంవత్సరాలకంటె ఎక్కువపండదు. తిరిగికా ఫలవంతం కొట్టిరాగు చేసుకోవలసిందే. ఇలా చేసే వ్యవసాయం రైతుల జీవనోపాధికి సరిపోనందున, అడవుల్లో కలప కొట్టుకొని, యితరులకు తీసుకువెళ్ళి అమ్ముకునేవారు. పది సంవత్సరాలక్రితం దీన్ని ప్రభుత్వం నిషేధించింది. [illegible]

నిమ్నజాతుల కష్టాలు

★

[illegible]

పిఠాపురం తాలూకాలో ఆహార కరువు

[illegible] ... మరమ్మతు చేయించి, రైతులకు తోడ్పడాలి.

కె. బుల్లిరాజు,
కార్యదర్శి
పిఠాపురం తాలూకా ఆహారకమిటీ.

గ్రామశ్రేయస్సుకై సొంతకృషి

[illegible]

ఎస్టేటు రైతుల సొంత చొరవ

[illegible]

ప్రజాస్వామ్యంకోసం ఇండోనీషియా ప్రజల పోరాటం

"మాది పవిత్రమైన స్వాతంత్ర్య ఉద్యమం. ప్రజాపక్షాలన్నీ కలసి, అచ్చమైన ప్రజాస్వామిక సూత్రాలపై సాగిస్తున్న ఉద్యమం మాది. మా సకలైశ్వర్యాలను పీల్చి పిప్పిచేసిన డచ్చిసామ్రాజ్య ప్రభుత్వాన్నిక సాగనీయకుండా చేయడానికే మేమీఉద్యమం నడుపుతున్నాం. మిత్రరాజ్యాల న్యాయవృష్టిపై మాకు పూర్తి విశ్వాసముంది డచ్చిప్రభుత్వానికి వారు జ్ఞానోపదేశం చేయగలరని నమ్ముతున్నాం"-అని ఇండోనీషియా ప్రజా ప్రభుత్వ నాయకుడు డాక్టరు సోకర్నో ఎలుగెత్తి చాటాడు.

కాని, డచ్చి సామ్రాజ్యవాదుల దృష్టిలో ఈ ప్రజా ప్రభుత్వం "జపానువారి కీలుబొమ్మ ప్రభుత్వం" (డచ్చి ఇన్ఫర్మేషన్ వార్తా శాఖ ప్రకటన). బ్రిటిష్‌సర్వసేనాధిపతి అడ్మిరల్ మౌంటుబేటన్‌యొక్క డచ్చి సలహాదారుడు వాండర్‌ప్లాస్ ఈ ప్రభుత్వాన్ని "ఫాసిస్టుప్రభుత్వ"మని కూడుకూతలుకూశాడు. ఇండోనీషియా వారి ప్రకటనలను నమ్మి మోసపోవద్దన్నాడు బ్రిటిష్ ప్రధాని అట్లీ. అనవతి స్వాతంత్ర్య పోరాటాన్ని అణగద్రొక్కి, ఈ సామ్రాజ్యవాద ప్రభుత్వాన్ని తిరిగి అక్కడి ప్రజలనెత్తిపై రుద్దడానికి బ్రిటిష్ ప్రభుత్వం తన బలాన్నంతటినీ వినియోగిస్తూంది. ఈనాడు వలసదేశాల ప్రజా ఉద్యమాలకు, సామ్రాజ్యవాద శక్తులకు మధ్య ఉన్న సంబంధానికిది చక్కని ఉదాహరణ.

"ఈ దేశంయొక్క సిరి సంపదగురించి చెప్పనక్కరలేదు. బంగారం, వజ్రాలు, గంధకం, బ్రహ్మాండమైన ఖనిజ గనులు - ఎక్కడ చూచినా ఇవే. ఈ సంపద అంతా డచ్చి సామ్రాజ్యవాదులదే. ఈ సంపదనంతా డచ్చివారి కొట్లను నింపుతున్న ఇండోనీషియా ప్రజల జీవితం మహాకష్టమయం. వారిది బానిస బ్రతుకు. దుర్భరమైన దారిద్ర్యం అక్కడ మూర్తీభవించింది. అక్కడి ప్రజలకు బొందెలో ప్రాణం నిలిచి ఉండడానికి చాలినంత ఆహారం మాత్రమే లభిస్తుంది విద్యా సౌకర్యాలు నిండుసున్న."

ఇంత అమానుషంగా తమ్ము పీల్చి పిప్పిచేస్తున్న డచ్చి సామ్రాజ్య ప్రభుత్వాన్ని ఏవిధంగా నయినా కూలదోసి, స్వాతంత్ర్యాన్ని చేపట్టాలనే ఆకాంక్షతో తహతహ లాడిపో... [illegible] ... తాత్కాలిక స్వతంత్ర ప్రభుత్వాన్ని స్థాపించుకున్నారు. ప్రపంచంలోనూతన ప్రజాస్వామిక వ్యవస్థను స్థాపింప ఉద్యమించిన మిత్ర [illegible]

గత చరిత్ర

[illegible]

జావా!

కాగడాకు నూనెలేదు ।
కాల్చేందుకు మనిషిలేదు ।
కాని, డచ్చిరాణి కిప్పుడు
కావాలట జావా ।

జావా ఒక మహోత్పాత
మై సాగింపని తెలుసును ।
కాని, తరాజా తనదే
పైపై కెత్తే దురూహ ।

జగతో కుజతో వాణికే
మూవలిరాణి బోసినోట
పనరితం పలుకుతోంది
ఎక్కాలని నల్లకి తను ।

నీయుగమై పోయిందని
మూవగ సాటిస్తామని

నీవెత్తిన కాగడాకు
మాగని తూజా కాదని
జావా సర్వం మంగళ
జయదుందుభి మ్రోగిస్తే
రాణికి భయమై రాజుల
కాళ్ళవేళ్ళ పడుతోంది ।
ప్రజలరక్తం పితికి కాగడా
రగిలిస్తే రాజులు,
ప్రజాశక్తి వారివంశ
వృక్షం తెగనరుకుతోంది ।
రాజులకిక చీట్లపేక
లోకం, ఆశ్రయమిస్తే
బడిపిల్లలు వాచకాలు
గని పకపక నవ్వుతారు ।

— అనిశెట్టి సుబ్బారావు

పాసిస్టులతో సహకారమా?

[illegible]

ఇది ప్రజాస్వామికోద్యమం

[illegible]

తాపీ మోహనరావు

ప్రధానంగాగల ఇలాంటి ఆశయాలతో ప్రారంభమయిన ఈ ఉద్యమం, వాటిని సాధించడానికి ఏర్పడిన సోకర్నో ప్రభుత్వమూ, ప్రజలందరియొక్క సానుభూతి సహకారాలను చూరగొన్నదని వేరేచెప్పనక్కర్లేదు. అంతే కాదు, తమ అధికారం వ్యాపించినచోటల్లా జపాను సైనికుల్ని ఖైదుచేసి వారిని నిరాయుధుల్ని చేస్తోంది సోకర్నో ప్రభుత్వం.

ఇలాంటి చరిత్ర, ఇలాంటి ఆశయాలు గల ఇండోనీషియా స్వాతంత్ర్యోద్యమం ప్రజాస్వామికోద్యమమో, లేక ఫాసిస్టుల చేతిలో కీలుబొమ్మో ప్రజలే నిర్ణయించగలరు.

డాక్టర్ సోకర్నో ప్రభుత్వం ఫాసిస్టుసంస్థ అని డచ్చి పాలకవర్గం గొంతుచించుకొని గోలచేస్తూంది. బ్రిటిష్ ప్రధాని పరోక్షంగా ఆ ప్రచారాన్ని బలపరుస్తున్నాడు. కాని వీరు తమ గుడ్డి ఆవేశంలో ఒక్క విషయాన్ని మరచి పోతున్నారు. ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో కాకలుదీరిన ప్రపంచ ప్రజాశక్తులన్నీ ఈనాడు డాక్టరు సోకార్నో ప్రభుత్వాన్ని ఏకగ్రీవంగా బలపరుస్తున్నాయి. అతనే ఫాసిస్టు అయితే ఇదెలా సంభవమో డచ్చి సామ్రాజ్యవాదులూ, అట్లీను చెప్పగలరా?

ఇండోనీషియా ప్రజల్లో నూరింట 90 వంతులు డచ్చి ప్రభుత్వం పట్ల విశ్వాసం కలిగి ఉన్నారని డచ్చి ప్రభుత్వ ఏజంటు వాండర్ ప్లాస్ ప్రకటించాడు. అదే నిజమయితే నేటి ఇండోనీషియా స్వాతంత్ర్య పోరా... [illegible]

డచ్చి, బ్రిటిష్ కుతంత్రాలు

[illegible] (మిగతా 11వ పేజీ)

కోస్తా జిల్లాలలో తుఫాను బీభత్సం

బాధానివారణకు ప్రజలకర్తవ్యం

ముక్కామల నాగభూషణం

ఈ నెల 18 వ తేదీన వీచిన తుఫాను వల్ల కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి, విశాఖ, జిల్లాలలో విపరీతమైన నష్టాలు కలిగాయి. 1925 వ సంవత్సరంలో వచ్చిన తుఫాను వేసవిలో రావడంవల్ల ఇండ్లు పడిపోవడం, పశునష్టాలు, కొద్దిగా ప్రాణనష్టాలు కలిగినా, పైరులనష్టం లేదు. అందుచేత ప్రజలు, ముఖ్యంగా రైతులు పెద్దగా దెబ్బ తినలేదు. ఈనాడలా కాక కొద్దిగానో గొప్పగానో ప్రతిప్రాంతమూ దెబ్బతిన్నది. దానితోపాటు ఇళ్లు పడిపోవడం, పశునష్టాలు కొద్దిగా ప్రాణనష్టాలు కూడా కలిగాయి. ఇళ్లు పడిపోయిన పేదప్రజలు, పైరువంటలు పాడైన రైతులు విపరీతమైన కష్టనష్టాలను ఎదుర్కొనవలసివచ్చింది. సాధారణంగా పేదప్రజల గుడిసెలు, పాకలుపశువుల కొట్టాలు(కొలలు)అన్నీ నేలమట్టమయ్యాయి. కొన్నిచోట్లమిద్దెలు, ఇళ్లు కూడా పడ్డాయి. చాలాభాగం పెంకుటిండ్లమీద పెంకులు లేచిపోయాయి. రైతుసంఘ వర్కర్లు సంపాదించిన వివరాల ప్రకారం ఒక్క దివితాలూకాలోనే 6000 ఇండ్లు నష్టపడ్డాయి. బందరు పట్టణంలో 3000 ఇండ్లు దెబ్బతిన్నాయి. వీటినిబట్టి అంచనావేస్తే, తుఫానుకు గురియయిన 5 జిల్లాలలోనూ 1,00,000 ఇండ్లవరకూ నష్టపడి వుండవచ్చు. ఇలా నష్టపడ్డ వారిలో పేదలెక్కువ. తల దాచుకోడానికి చిన్నదైన విధంగానైనా వీటిని తిరిగి నిర్మించుకోవడం కష్టం. ముఖ్యంగా పట్టణాలలోనూ, సముద్ర ప్రాంతాలలోనూ గల పేదల విషయంలో మరీకష్టం.

వంటల నష్టం

ఇక వంట విషయం పరిశీలిస్తే ఇంత నష్టమని విలువకట్టడమే కష్టం. ఈ 5 జిల్లాలలోనూ 35 లక్షల యకరాల వరిపైరు వున్నాయి. ఇందులో బనంగి, రసంగి కోతకువచ్చాయి. విపరీతమైన గాలి దెబ్బలకు గింజ రాలిపోయి. సగటున యకరం 18 రెండు బస్తాల చొప్పున ధాన్యం నష్టపడి వుంటుంది. పాల అకుల్లో తుఫానునాటికి ఈనివుంది. బందరు, కైకలూరు తాలూకాలలోనూ పశ్చిమగోదావరి జిల్లాలోను యీ పైరు జాస్తి. దీనికి ఈదురుగాలివాన తగలడంవల్ల చాలా ఎక్కువనష్టం వుంది. అందుచేత యకరం 1కి 2 బస్తాలమొదలు 4 బస్తాలవరకు దెబ్బ తింటుంది. అంతవరకూ ఈనకుండా వున్న ఊడుపు. అట్టగడ్డ నవ్వైరాలు కూడా పోటులకుబు చీలిపోయి. వరదనీరుపడడంవల్ల అడుగు పత్తికాయలు కుళ్ళిపోయి. సగటున యకరానికి రెండుబస్తాల చొప్పున నష్టపడ్డాయి. కొన్ని ప్రాంతాలలో ఈ నష్టాలు మరీ ఎక్కువగా ఉన్నాయి. సముద్రపునీరు పొంగి రావడంవల్ల కాకినాడనుండి బందరు వరకు తీరప్రాంతాల పైరులు చాలా భాగం పూర్తిగా దెబ్బ తిన్నాయి. ఈ భూములు ఉప్పుపూరిపోవడంవల్లవచ్చే సంవత్సరంకూడా పండవు. అవనిగడ్డ తాలూకాలో శారదానది పొంగి కట్టలు తెగినవి. వంట విపరీతంగా నష్టపడింది. మరికొన్ని ప్రాంతాలలో గాలికి పైర్లు పడిపోయి వర్షపు నీటిలో మునిగిపోవడంవల్ల ఎక్కువగా నష్టపడ్డాయి. మరోవైపు సత్తెనపల్లి తాలూకా మున్నగుచోట్ల చెరువులు తెగిపోయి. [illegible] నల్లకొర్ర (పునాస) వంటలు గూడా కొట్టుకుపోయాయి. చెరువుల క్రింది మాగాణికి ముందు తడికి వీలులేదు. ఈ విధంగా కలిగిన నష్టాలను పరిశీలించి ఎంత జాగ్రత్తగా అంచనా వేసినా యకరం 18 సగటున రెండు బస్తాల ధాన్యం పోయిన 35 లక్షల యకరాలకునష్టం 60 లక్షల బస్తాలుంటుంది. అనగా 3.57 148 [illegible]. అంటే అంధ్రరాష్ట్రానికి వచ్చే సంవత్సరం కనీసం 1 లక్ష టన్నులైనా ఆహారపదార్థాల లోటు ఏర్పడుతోం దన్నమాట.

పూర్తిగా దెబ్బతిన్నవి తోటలు

అన్నింటిమించి రైతులు కోలుకోలేనంతగా దెబ్బతిన్నది తోటపైరులవల్ల. నిమ్మ, నారింజ, బత్తాయి మున్నగు చెట్లు పడిపోవడం లేదా నిలచివుంటే 100కి 80 వంతులు కాపురాలిపోవడం జరిగింది. అరటితోట్లు చాలాభాగం పూర్తిగా నాశన మయ్యాయి. కొబ్బరితోటల నష్టంకూడా ఇందుకు [illegible] అలాగే ఉంది. ఒక్క కేశనపల్లి (తాడికొండ తాలూకా) లోనే 9000 ల కొబ్బరిచెట్లు విరిగి పడిపోయాయంటే ఈ తోటల [illegible] నష్టం కలిగిందీ వూహించవచ్చును. జామ, సీతాఫలం మొదలైనఫలవృక్షాలన్నీ దెబ్బతిన్నాయి మామిడిచెట్లు చాలాభాగం విరిగిపోయాయి. తమలపాకు తోటలలో లేతతోటలను కొన్నింటిని మినహాయిస్తే ముదురు తోటలన్నీ (ముదురుతోటలలో తమలపాకు తీగెలు పాకేందుకు వేసిన అవిసెచెట్లు విరిగిపడిపోవడంవల్ల) నాశనమయ్యాయి. చెరుకుతోటలలో సగటున య 1 కి 5 టన్నులవరకూ నష్టం కలిగింది. పసుపు, కంద, రామములగ, మిర్చి మొదలగు తోటలన్నీ దెబ్బతిన్నాయి. అందువల్ల తెనాలి, బెజవాడ, నరసాపురం, తణుకు, కొత్తపేట, రాజోలు, అనకాపల్లి మున్నగు తాలూకాలలో రైతులు కొన్ని చోట్ల తోటల కొన్న బేరగాళ్ళు, విపరీతమైన నష్టాలకు గురిఅయ్యారు. ఆర్థికంగా లెక్కవేస్తే ఈ నష్టం కొన్ని గ్రామాలలో ఒక్కొక్కరికి లక్షలసంఖ్యలో వుంటుంది. మొత్తంమీద నష్టం కోట్లసంఖ్యలోనే. ఇక పళ్లు, కూరలు, కొబ్బరి, బెల్లం, చింతపండు, పంచదార మున్నగువాటి లోటువల్ల ప్రజల బాధలెలాగూ వున్నాయి.

జననష్టం పశువులనష్టం కూడా విపరీతం

ఇక పశువులనష్టం కూడా ఎక్కువగానే వుంది. సముద్రతీరప్రాంతాలలో ఈ నష్టాలు ఎక్కువగా సంభవించాయి. సముద్రపునీరు పొంగి గ్రామాలలోకి రావడంవల్లా, గాలివాన సముద్రప్రాంతాలలో ఎక్కువకావడంవల్లా, పశువులపాకలు ఎక్కువగా పడిపోయి, వాటి క్రింద బడి కొన్ని చచ్చినవి. మరికొన్ని వరదలపాలైనాయి. జననష్టంకూడా అక్కడక్కడ చెదురుగా అన్ని ప్రాంతాలలోనూ వున్నది. సముద్రప్రాంతాలలో ఎక్కువ ప్రాణనష్టాలు జరిగాయి.

ప్రభుత్వానికి ప్రజలకు హెచ్చరిక

ఈపరిస్థితులన్నీ జాగ్రత్తగా పరిశీలించి తగిన విధంగా కృషిచేయకపోతే రైతులు, కూలీలు ఇతర పేదలు ఎన్నో కష్టాల పాలౌతారు. తల దాచుకునేందుకు వీడులేక పేద ప్రజలు, ఆర్థిక నష్టాలను పూడ్చుకోలేక రైతులు అల్లాడిపోతారు. వంట నష్టాలవల్ల కరువులూ, కాటకాలూవచ్చే ప్రమాదాలేర్పడతాయి. కాబట్టి ప్రభుత్వమూ, ప్రజలూ అంతా ఈవిషయంలో తగు శ్రద్ధతో పనిచేస్తే గాని పరిస్థితి చక్కబడదు.

అలా చక్కబడాలంటే

వెంటనే ప్రభుత్వం ఈక్రింది విధంగా పనులు చేయాలి.

1. పట్టణాలలో మునిసిపల్ వర్కర్లు మున్నగు పేదలకూ, సముద్రతీర ప్రాంతాలలో ముంపులకు గురియయిన పేదలకూ వెంటనే గృహవసతులేర్పరచాలి. ఇతరచోట్ల వ్యవసాయ కూలీలు కార్మికులు మున్నగు పేదలకు తగువిధంగా సహాయపడాలి.

2. ప్రాణనష్టాలుజరిగినచోట్ల జాగ్రత్తగా విచారించి, వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందజేయాలి.

3. వంటలు నాలుగణాల వంటకంటె మించి పండకుండా పాడయినచోట్ల పూర్తి రెమిషన్ యివ్వాలి.

4. చెరుకుపంటపై అదనంగా విధించే బెట్టింపు శిస్తును తీసివేయాలి.

5. నారింజ తమలపాకు, అరటిమున్నగు తోట రైతులకు శిస్తు పూర్తిగా రద్దుచేయాలి. తోటలను తిరిగి పెంచుకోడానికి అవసరమైన డబ్బును "టక్కావీ లోన్లు"గా, వడ్డీలేకుండా యివ్వాలి. అలాఋణాలను నాలుగుసంవత్సరాల తరువాత నుండి మాత్రమే వసూలుచేయాలి.

6. వ్యవసాయదారులకు ఇచ్చిన ఋణాలను ఈ సంవత్సరం వసూలుచేయగూడదు.

7. కొత్త ఋణాలను వ్యవసాయదారులకు ద్వారా విరివిగా యివ్వాలి.

8. అమ్మోనియా [illegible] మున్నగు ఎరువులతో రైతులకు వ్యవసాయ శాఖద్వారా వెంటనే సప్లయిచేయాలి.

9. కొరతప్రాంతాలకు, వంటలు బాగా నష్టపడ్డ ప్రాంతాలకు, వెంటనే ఆహారపదార్థాలు సప్లయిచేసి సక్రమంగా ప్రజలకందేలా చూడాలి.

10. జిల్లా కలెక్టర్లకు రు. 5000ల వరకు మాత్రమే తుఫాను బాధానివారణకు ఖర్చు పెట్టుటకు అధికారమిస్తే చాలదు. అవసరమైనచోట్ల తగువిధంగా సహాయంచేయడానికి అవసరమైనంత ఖర్చు పెట్టాలి.

11. జిల్లా బోర్డులు గ్రామాలలోనూ, మునిసిపాలిటీలు పట్టణాలలోనూ పేదలకు విరివిగా సాయంచేయాలి. అంతేగాని బెజవాడ మునిసిపాలిటీలాగా ఖర్చుపెట్టదలచిన రెండువేలు కూడా మళ్ళీ దాచుకోడానికి ప్రయత్నించకూడదు.

12. చెరువులు, కాల్వలు, మురుగునీటి వసతులు, రహదారులు వెంటనే మరమ్మతు చేయించాలి.

13. గ్రామోద్యోగులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మున్నగువారి ద్వారా సరియైన లెక్కలూ, వివరాలు సేకరించి ప్రజాప్రతినిధుల సూచనల ననుసరించి బాధానివారణకు తోడ్పడాలి.

ప్రజల కర్తవ్యం

ప్రజలు ప్రభుత్వంపైవున్నూ కూర్చుంటే చాలదు. సామ్రాజ్యవాదప్రభుత్వం ప్రజలనుండి గుంజడంలో వహించే శ్రద్ధ ప్రజల కొరకు ఖర్చుపెట్టడంలో వహించదు. అప్పుడే బెజవాడలో ఏర్పడిన "అధికార తుఫాను బాధా నివారణ కమిటీ" పుబ్బలో పుట్టి ఉత్తరలో రిత్తయిపోయిందన్న సామెతయింది. కాబట్టి ప్రజలే పూనుకొని తుఫానుబాధా నివారణకై ఐక్యకమిటీలను నియమించుకొని, వాటిద్వారా తమశక్తికొలది బాధితులకు సాయంచేయాలి. ఐక్యకృషిద్వారా ప్రభుత్వాన్ని కదలించి బాధితులకు అవసరమైన సాయమంతా చేయించాలి.

ప్రభుత్వం ఇంతవరకు కదలకపోయినా ప్రజలు, ప్రజాప్రతినిధులు చాలా కృషి చేస్తున్నారు. విశాఖపట్నంజిల్లా అనకాపల్లి టౌను పేటల్లోకి సుమారు 5 అడుగులవరకు నీరురాగా, కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు ఇతరులు అంతా కలసి ప్రజలను రక్షించారు. స్త్రీలను పిల్లలనూ పేటలోనుండి సురక్షిత స్థలాలకు చేర్చారు. 400 మంది ప్రజలకు రెండురోజులపాటు ఉచితంగా భోజనాలు ఏర్పాటుచేశారు. అంతేకాకుండా మరునాటి నుండి బయలుదేరి పడిపోయిన ఇండ్లలెక్కలు తయారుచేసి ప్రభుత్వానికందజేశారు. ప్రభుత్వం పడిపోయిన యింటికి రు 8 ల చొప్పున ఇస్తూవుంటే - అందులో జరిగే అవకతవకలను అరికట్ట గలిగారు. ప్రభుత్వం ఇంకా ఎక్కువ సాయ చేయాలని ఆందోళన చేస్తున్నారు. అందరూ కలసి పనిచేస్తే సాధించలేనిదేముంది ?

మరొక ఉదాహరణ

గుంటూరుజిల్లా సత్తెనపల్లిలో తుఫానుకు పేదల ఇండ్లు పడిపోయాయి. 200 మంది తలదాచుకునేందుకు అవకాశంలేక అవస్థపడుతోంటే కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులోనూ, క్లబ్బులోనూ యేర్పాట్లు చేశారు. కమ్యూనిస్టు వర్కర్లు బయలుదేరి ప్రజలనుండి ఒక్కరోజులో రు. 250 లు వసూలుచేశారు. 1100 మందికి మనిషికి సోలెడు బియ్యం చొప్పున 6 బస్తాల బియ్యం ఉచితంగా పంచారు. బొంగులూ, తాటాకూ కూడా ఉచితంగా పంచుతున్నారు. వర్తకసంఘంవారు 2000మంది పేదలకు భోజనం ఏర్పాటుచేశారు.

వెంటనే పట్టణంలోని పెద్దలు, ఉద్యోగులు సమావేశమై శ్రీ సుబ్బారామయ్యగారు అధ్యక్షులుగాను, కామ్రేడ్ వావిలాల వీరభద్రరావు కార్యదర్శిగాను తుఫానుబాధానివారణ సంఘాన్నేర్పరచుకున్నారు. రిలీఫ్ చురుకుగా చేయగలుగుతున్నారు. తాలూకాలోని మాదల, కూరపాడు, నందిగామ, తిక్కిరెడ్డిపాడు మున్నగు గ్రామాలన్నిటిలోనూ, రైతుసంఘ వర్కర్లు పడిపోయిన ఇండ్లకు మహజర్లు పెట్టించారు. డెప్యూటీ కలెక్టరువద్దకు రాయబారం వెళ్ళి పరిస్థితులు వివరించారు. రిలీఫ్ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

అదే తాలూకా రాజోలు గ్రామం, విపరీతమైన వర్షంవల్ల గ్రామానికి ప్రక్కనున్న ముసురుకాలవ పొంగి కట్టలు తెగిపోయే పరిస్థితి ఏర్పడింది. చూచారు కమ్యూనిస్టులు. గ్రామస్థులందరినీ సమీకరించారు. గడ్డికట్టలతో అడ్డుకట్ట తెల్లవార్లూ కావలావుండి తెగకుండా చేయగలిగారు. అందరూ కలసి కృషి చేసి సాధించిన ఫలితాలివి.

ఇక గుంటూరులో

19 వ తేదీకి తుఫాను ఆగింది. బస్తీ అంతా నానా బీభత్సంగావుంది. వచ్చే పోయే జనం నల్లచెరువుగండి విషయంచర్చిస్తున్నారు. ప్రతివారి నోటివెంటా ఇంతగండి పూడ్చేవారెవరు ? పేదల గుడిసెలను ఊడిచిపెట్టి ఫ్యాక్టరీలకు ప్రమాదం తెస్తున్న ఈ వరదను ఆపేదెట్లా ? కరువులో అధికమానమని వున్ననీరు కాస్తాపోతే గుంటూరు గతి ఏంకావాలి ? అనేప్రశ్న లేవరంపరలుగావస్తున్నాయి. ఎవరి కొంపగోడీ వాళ్ల సర్దుకుంటూంటే పిలిస్తే పలికే నాథుడే లేడు. అని మునిసిపల్ అధికారులు తటపటాయిస్తున్నారు.

బస్తీలోగల పేదల పేటలన్నీ ప్రమాదం పాలైనాయి. తిండిలేక నానా తిప్పలూ పడుతున్న కష్టజీవుల కొంపగోడీ కూలిపోయాయి. చెరువు వరద ఒక స్త్రీ ప్రాణాన్ని సహితం బలిగొంది. పేదల కంచాలూ ముంతాలూ ఎత్తుకుపోయింది. 1500 కుటుంబాలకు పైగా అల్లాడిపోతున్నాయి.

సరిగా ఆ సమయంలోనే చెరువు గండి మధ్యగా తడిసి ధగధగ మెరుస్తూ ఎగురుతోంది ఎర్రజెండా. కమ్యూనిస్టులు, కార్మిక విద్యార్థిసంఘాల సభ్యులూ కలశారు. మొత్తం 150 మందికి పైగా పూనుకొని గండి పూడ్చ సాగారు. ఇంతలోనే ముస్లింలీగు జెండాతో 40 మంది ముస్లిం సోదరులువచ్చి పనిలో ప్రవేశించారు. వర్షములోనే వరద ఆగింది. గండి పూడింది. అక్కడినుండి పట్టణంలోని కమ్యూనిస్టునాయకులు వందలకొలది తుఫాను బాధితులను కూడగట్టుకొని కలెక్టరు వద్దకూ, క్షామనివారణ సంఘ అధ్యక్షునివద్దకూ రాయబారం వెళ్లారు. క్షామనివారణ సంఘంవారిచ్చిన 6 బస్తాల బియ్యాన్ని పేదలకు పంచిపెట్టారు.

కొండావారి వింతధోరణి

20వ తేదీ సాయంత్రం క్షామనివారణ సంఘ సమావేశం జరిగింది. వెనుక రూపాయికి దమ్మిడీ చొప్పున కరువుపన్ను వసూలు చేశారు వర్తకులు. ఈమొత్తం రాబట్టి ఖర్చుపెట్టడానికి బాధ్యతవహించిన దీ క్షామనివారణ సంఘం. బ్రతిమిలాడినా దేశభక్తులు తమ "విప్లవపీఠం" దిగని రోజులవి. షాహుకార్ల అదిరింపులకు బెదరింపులకు నిలబడిఏకాకిగా పోరాడి రు. 50,000 లకు పైగా వసూలు చేశారు క్షామనివారణ సంఘంలో సభ్యులైన కమ్యూనిస్టులు. చౌకడిపోలద్వారా కృషిచేసి లోగడ కరువుకాలంలో పేదలకు కొంత సాయం అందించారు. షాహుకార్ల బొక్కసంలోనే మూలుగుతున్న మొండిమొత్తం రు. 30,000 లు కాక మరొక రు. 30 000 సంఘం పేరుతో నిల్వవుంది.దానిలోనుండి ఎనిమిదివేల రూపాయలు తుఫాను బాధానివారణకై ఖర్చుపెట్టడానికి నిర్ణయించారు. కమిటీ సభ్యులు కలెక్టరు హాజరయ్యారు. అనాగుడ దయమే కొండా వెంకటప్పయ్య పంతులుగారు కలెక్టరువద్దకు రాయబారం వెళ్ళి ప్రభుత్వం ఇచ్చే సాయమంతా తమద్వారానే జరగాలంటకోరారు. దానిని అవకాశంగా తీసుకున్నారు కలెక్టరు. ఇతర ప్రజాప్రతినిధులతో పనిలేదు; ప్రజలకుచేసే సాయమంతా మాద్వారానే అందించండని పంతులుగారు కోరితే ప్రజా ప్రతినిధులలో చీలికలున్నాయి కాబట్టి ప్రభుత్వోద్యోగులు గల కమిటీనివేసి దానిద్వారా ఆ ఎనిమిది వేలూ ఖర్చుపెడతామన్నారు కలెక్టరు. కమ్యూనిస్టు సభ్యులు దానికి వ్యతిరేకించారు. అన్ని పార్టీల ప్రతినిధులతోనూ కూడిన కమిటీనివేయాలన్నారు. ఆఖరుకు కనీసం ఏపార్టీకి చెందని పురపెద్దలతోనయినా కమిటీని ఏర్పరచమన్నారు. కాని క్షామనివారణ సంఘంలో సభ్యులుగావున్న వర్తక ప్రముఖులంతా కలెక్టరుకుతాళం వేశారు. కొల్లపైనా, కాంగ్రెసు అండాలూ. కలెక్టరుకు ప్రక్క తాళాలూ - ఫలితం ప్రజా ప్రతినిధులు లేకుండా ప్రభుత్వోద్యోగులతో కూడిన కమిటీ ఏర్పడింది. ప్రజల [illegible] ప్రభుత్వ ఉద్యోగుల పెత్తనమూనూ, పేరిక లేగా కారణం !

ఇది గమనించైనా కలిసికాకపోతారా అని మరునాడు కొంతమందికమ్యూనిస్టులు కొండా వెంకటప్పయ్యగారివద్దకు వెళ్ళి అన్నిపార్టీల ప్రతినిధులతో, ఇతర పెద్దలతోకూడిన కమిటీని ఏర్పరచి పనిచేదామని కోరారు. తరువాత చెపుతామన్నారు పంతులుగారు. కాని యింతవరకూ కలసిపనిచేసే సూచనలు కనబడడంలేదు. అయినా, కమ్యూనిస్టులు, ఇతర పెద్దలు కలసి తుఫాను నష్టనివారణకు తీవ్రకృషిచేస్తున్నారు. 8 దళాలు పేటపేటకు బోయి పడిపోయిన ఇళ్ళలెక్కలుతీసి క్షామనివారణ కమిటీ వేసిన సబ్‌కమిటీకి అందించారు. ఇప్పటికి నాలుగువేల రూపాయలు పేదలకు పంచడానికి పనిచేశారు. అరండేల్ పేటలో పెద్దల సాయంతో తుఫాను ఆగిన వెంటనే డబ్బూ, బియ్యము వసూలుచేసి 600 మందికి భోజనవసతులు కలిగించారు.

ప్రజాసేవా? కావలసినది ఓట్లా ?

గుడివాడ పట్టణంలో తుఫానుకు ఇండ్లు పడిపోతుంటే కమ్యూనిస్టులు, యువజన, కార్మిక సంఘాల సభ్యులూ కలసి ప్రజలను సురక్షిత స్థానాలకు చేర్చారు. షావుకారును, తహశీల్దారును కలుసుకొని ప్రజావసతులు సంపాదించగలిగారు. [illegible]. కొంతమందికి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులోనే భోజనాలు ఏర్పాటుచేశారు. మునిసిపాలిటీ చైర్మన్ వద్దకు రాయబారం వెళ్ళగా ఇండ్లు పడిపోయినవారికి సాయం చేయడానికి మునిసిపాలిటీ అంగీకరించింది. కాని కాంగ్రెసువాదులు మాత్రం కలిసిరాకుండా 20 వ తేదీన ప్రత్యేకంగా కృషి ప్రారంభించారు. అదైనా 9 వ వార్డులో మాత్రం వివరాలు తయారుచేసి పూరుకున్నారు. 4 వ వార్డుకి వెళ్ళి కాంగ్రెసుకు ఓటు యిస్తేనే పేర్లు వ్రాస్తాం. లేకపోతే లేదని అని వచ్చారు. కమ్యూనిస్టులు వెళ్ళి వివరాలు తయారుచేసి పంపారు. దేశభక్తులకు కావలసినది ఓట్లా ? ప్రజాసేవ ఏది ముఖ్యం ?

సరిగా బెజవాడలో కూడా ఇలాగే జరుగుతోంది. ఓటు యిస్తానంటే సాయం చేస్తాం. లేకపోతే లేదని ఖచ్చితంగా చెబుతున్నారు. తమవారేనని నమ్మకమున్న వారికి మాత్రం దాగానేసాయంచేస్తున్నారు. మునిసిపల్‌వర్కర్లకు ఏపరిస్థితులలోను సాయం చేయకూడదని కాంగ్రెసువాదుల నిర్ణయం. ఎందువల్లనంటే వారంతా ఎలాగూ కమ్యూనిస్టులకే ఓట్లిస్తారట. పేదలూ, బాధానివారణ కాదు వీరికి కావలసింది కాంగ్రెసుకు ఓట్లు - ఇదే కలం.

ఇక ప్రభుత్వం ఒక కమిటీ వేసింది. మునిసిపాలిటీ రెండువేల రూపాయలు చేసింది పేదల బాధానివారణ కంటూ. ఎన్నాళ్లన్నా కమిటీ పనిచేయదు. మునిసిపాలిటీ డబ్బివ్వదు. ఏమిటీ వీరి ఉద్దేశ్యం. అన్నారుగా కాంగ్రెసువాదు లొకవైపునా కమ్యూనిస్టు లొకవైపునా. డబ్బు వసూలుచేస్తారు. అవసరమయిన సాయం చేస్తారు. [illegible] కదలకుండా కాలం గడిపేద్దాం. ఇదీ ప్రభుత్వ ఉద్యోగులు, మునిసిపాలిటీ అధికారుల ఉద్దేశ్యం. ఈ విధంగా వీరంతా ఒకవేళ దావం సహించినప్పటికీ కమ్యూనిస్టులూ, యువజన సంఘ సభ్యులూ, కార్మికులు, బాధానివారణకు తీవ్రంగా కృషి చేశారు. తుఫాను రోజునే కదిరి ఇండ్ల పడిపోయినవారికి తలదాచుకునేందుకు వసతులు కలగజేశారు. ప్రజలనుండి రు. 640 డబ్బు వసూలుచేసి 17 వ తేదీ రాత్రినుండి 20 వ తేదీవరకు మొత్తం 5000 మందికి భోజనం పెట్టారు. ఇది చూచి శ్రీమతి దొడ్డపాటి సీతాబాయమ్మగారు రు. 50 లు [illegible] యిచ్చారు. గొల్లపూడి నరసింహారావుగారు తనవద్దనున్న రు. 13 లు సంతోష పూర్వకంగా యిచ్చారు. కొప్పురావూరి సత్యనారాయణ, కాజ అయోధ్య రామయ్య, పొట్లూరి సత్యంగారలు ఎంతో శ్రద్ధగా పనిచేశారు. పుష్పల లక్ష్మణరావుగారు చెరుకుపల్లి పట్టాభిరామయ్య (వకీలు) బొమ్మం వీరరాఘవయ్య (వకీలు) గార్లవంటి పెద్దలు సాయం చేస్తున్నారు. ఇంతలో పట్టణ పారిశుధ్యంపై పు తిరిగారు. వీధులూ, దొడ్లూ అన్నీ నానా పాడుగా వున్నాయి. వర్కర్లకు అవసరమయిన చీపుళ్లు వగైరా సామాన్లు సప్లయిలేదు. పార్టీసభ్యులు, యువకులు, వర్కర్లంతా కలసి చీపుళ్లూ, తట్టలూ తెచ్చుకున్నారు. 21 వ తేదీ ఉదయం గవర్నరుపేట, సూర్యారావుపేట ఊడ్చి బాగు చేశారు. తమ ఇండ్లముందు బాగుచేస్తున్నప్పుడు అనేకమంది. ప్రజలుపార్టీని సాయం చేశారు. అసహ్యకరంగావున్న వీధులను బాగుచేస్తోంటే సంతోషించనివారెవరుంటారు?

దేశభక్తుల కోర్కెను తిరస్కరించడం, ప్రభుత్వతీర్పును పాటించడం

బందరులో.........తుఫాను తగ్గగానే డాక్టరు వెంకట్రామశాస్త్రిగారు మాజీ కాంగ్రెస్ యం. యల్. సి. అయిన కాశీనాధుని పూర్ణ మల్లికార్జునుడుగారి వద్దకువెళ్ళి అన్ని పార్టీల ప్రతినిధులతోనూ, పట్టణంలోని పెద్దలతోనూ, కూడిన తుఫాను బాధానివారణ కమిటీని స్థాపించాలని కోరారు. కాని మల్లికార్జునుడు గారు కమ్యూనిస్టులతో కలసి పని చేయుటకు నిరాకరించారు. ఇంతలో జిల్లా కలెక్టరు చొరవతీసుకొని రమణయ్యనాయుడు గారి ద్వారా పట్టణంలోని పెద్దల నందరినీ సమావేశపరచారు. అన్ని పార్టీలవారినీ కలిపి ఒక కమిటీని స్థాపించారు. ఆకమిటీకి రమణయ్యనాయుడుగారు అధ్యక్షులు : పూర్ణ మల్లికార్జునుడుగారు కార్యదర్శి. కమిటీలో కమ్యూనిస్టులు, ముస్లింలీగర్లు, తదితరులు అందరూ వున్నారు. ఈకమిటీ ఇంతవరకూ రు 5000 లు వసూలు చేసింది. మరో రు. 5000 లు మునిసిపాలిటీ యిచ్చింది. ఇంకా రు. 15000 లు వసూలు చేయటానికి సంకల్పించుకున్నారు. వసూలుచేసిన డబ్బంతా కమిటీద్వారానే పేదల కొరకు, ఖర్చుపెట్టదలిచారు. ప్రభుత్వోద్యోగులు పూర్తి సహకారాన్ని స్తున్నారు. ఈవిధంగా జిల్లాకలెక్టరు కలుగుజేసుకుంటే జాయింటు కమిటీ ఏర్పడి పనిచేస్తోంది. తోటి దేశభక్తులువచ్చి కోరినా పూర్ణ మల్లికార్జునుడుగారు కలసి పనిచేయ డానికి నిరాకరించారు. ఇప్పుడో ?, కలసి పనిచేస్తున్నారు. దేశభక్తుల కోర్కెను నిరాకరించడం పరప్రభుత్వపు తీర్పును మన్నించడం మంచిదని తోచింది కాబోలు పూర్ణ మల్లికార్జునుడు గారికి.

అందరూ కలవాలి

ప్రజాప్రతినిధులు తమలో తాము కలహించుకుంటే ఫలితం మాత్రం శూన్యమే అవుతుంది. ఎవరికివారు కొంతమందికి సాయం చేయ గలిగితే చేయగలుగవచ్చు. కాని అందరూ కలసి, ప్రభుత్వాన్నికూడా కదలించి పనిచేస్తేనే పేదలబాధా నివారణ సాధ్య మవుతుంది. రైతుల కష్టనష్టాలను తగ్గించగలుగుతాం. ప్రభుత్వం కదలకుండా సాచివేత వేయడానికి ప్రయత్నిస్తోంది. కాబట్టి అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులూ, ఏపార్టీకి చెందని పెద్దలు, అందరూ కలసి ఐక్య తుఫాను బాధానివారణ కమిటీల నేర్పరచాలి. ప్రజలనుండి విరివిగా విరాళాలు వసూలు చేయాలి. అప్పుడే మనం ప్రభుత్వాన్ని లొంగదీసి బాధానివారణకు మనం సూచించే కోర్కెలను అమలు జరిపేటట్లు చేయగలుగుతాం. కాబట్టి వెంటనే ఐక్యకమిటీలను అన్ని చోట్లా ఏర్పరచుకొని పనిచేయాలి. ప్రభుత్వం మన కోర్కెలను అమలుజరుపాలని ఆందోళన చేయాలి.

ప్రజలలో ప్రజలే సాయంచేసుకోవాలి

కర్షకుల రైతులు వ్యవసాయ కూలీలకు సాయంచేయాలి. రాజోలు తాలూకా కాస్తేని పాడులో పేదలైన వ్యవసాయ కూలీలకు అగ్రిమ రైతులు ఆశ్రయమిచ్చారు. 600 మందికి ఒక రోజున రైతుసంఘంద్వారా అన్నం పెట్టారు. సుమారు 480 మందికి బియ్యం, చోళ్లు పంచి యిచ్చారు. ఈ విధంగా చాలా చోట్ల జరుగుతున్నాయి. అన్నిచోట్లా విరివిగా జరిగేటట్లు ప్రోత్సహించాలి. ఇంతేగాకుండా తోటలసమస్య ఒకటుంది. రైతులనుండి కొన్నిచోట్ల పండ్లు అమ్ముకునేవారు తోటలు కొన్నారు. ఇప్పుడు తోటలు పూర్తిగా పాడయ్యాయి. కనుక పూర్తిడబ్బు చెల్లించలేక పోతున్నారు. అలాంటి చోట్ల తుఫానువల్ల కలిగిన నష్టాన్ని గుర్తించి సామరస్య పూర్వకంగా అమ్మినవారూ కొన్నవారూ కలసి పరిష్కరించుకునేలా చేయాలి. రేపల్లె తాలూకా తూర్పుపాలెం గ్రామంలో కామ్రేడ్ మండవ రామలింగేశ్వరరావు తండ్రి కృష్ణయ్యగారు సామాన్యరైతు. తన అరటితోటను తుఫాను ముందరనే రు. 400 లకు కొంటికిచ్చారు. కాని తుఫానువచ్చి తోట తుడుచుకుపోయింది. నష్టాన్ని గమనించి కొలుదారుకు రు. 400 లు తిరిగి యిచ్చివేశారా రైతు. ఇలాగే.........బెజవాడతాలూకా కోలవెన్నులో ఒకరైతు తన తోటను రు. 14,000లకు లోగడ అమ్మారు. ఇప్పుడు ఆ మొత్తంలో రు. 7000లు తగ్గించి తక్కిన రు. 7000 లు మాత్రం పుచ్చుకోడానికి ఒప్పుకున్నాడు. అలాగే ప్రతిచోటా నష్టాన్ని గుర్తించి పరిష్కరించుకునేటట్లు ప్రోత్సహించాలి. జమీందారీ ఏరియాలలో అవసరమైనచోట రిమిషనులు, చెరువుల మరమ్మతులు సాధించడానికి పూర్తిగా కృషిచేయాలి. ప్రతి గ్రామంలోను వివరంగానూ, విభాగంగానూ నష్టపడ్డ పైరులు, ఇండ్లు వగైరాల లెక్కలు తయారుచేసి, ప్రభుత్వం యిచ్చే సహాయం సక్రమంగా ప్రజలకందేలా కృషిచేయాలి. అప్పుడుగాని మనం మన ప్రజలకు కలిగిన కష్టనష్టాలను కొంతవరకైనా పోగొట్టగలం. లేకపోతే చేసేదేమీ వుండదు. బాధలకు లోనైన ప్రజలు, ఏడ్చిఏడ్చి అలసి నిద్రపోయిన పిల్లలమోస్తరుగా సహాయానికి ఎదురుచూచి, చూచి ఎండిపోయిన డొక్కలతో ఒక్క నిట్టూర్పువిడిచి తలలు వాల్చుస్తారు. కాబట్టి అలాంటి పరిస్థితులు కలగకుండా ముందుగానే మేల్కొని ఐక్యకమిటీల ద్వారా ప్రజల బాధానివారణకు తోడ్పడాలి.

పట్టాభిగారి భాష్యాలు ఎటు దారితీస్తున్నాయి?

— కంభంపాటి సత్యనారాయణ

డాక్టరు పట్టాభిగారు గుండుగొలను సభలో అహింసా సిద్ధాంతాన్ని గురించిచేసిన వివరిత వ్యాఖ్యానం కాంగ్రెసు వర్గాలలోనే కలవరం పుట్టించింది. ప్రభుత్వంవల్ల ఒక నీతి, కమ్యూనిస్టులవల్ల మరొక నీతి, ఉండాలని వాదించిన పట్టాభిగారు కాంగ్రెసు సిద్ధాంతాన్నే తారుమారు చేస్తున్నట్లు "ఫ్రీ ప్రెస్", "బాంబే క్రానికల్" మొదలైన పత్రికలు వ్యాఖ్యానించాయి. దీనితో పట్టాభిగారు, లోగడ ఆంధ్రా పత్రికలో విషయంతో పలికిన పలుకులను "వివరీకరిస్తున్నా"నంటూ మరొక ప్రకటన చేసినప్పటికి తన గుండుగొలను వుపన్యాసాన్ని కూడా "వివరీకరించ" పూనుకున్నారు.

కాని, యీ "వివరీకరణ" కూడా గందరగోళాన్ని మరింత ఎక్కువ చేస్తుందేగాని, తగ్గించదు.

కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టులు కాంగ్రెసు వాదుంమీద, రైతుసమావేశాలమీద, స్థానిక పార్టీలమీద, పదిహేను కర్రలతోనూ బరిసెలతోనూ కొట్టారట. అందువల్ల చాలా మందికి గాయాలు తగిలాయట. పది పదిహేనుమంది కమ్యూనిస్టులకు తలా 19 రు. 300ల చొప్పున జుల్మానాలు విధించటం, మూడేండ్లవరకు పూచీ కత్తులు పుచ్చుకోవటం జరిగిందట. కేసులలో సాక్ష్యం యిచ్చే వారిని కమ్యూనిస్టులు కొట్టి, సాక్ష్యం ఇవ్వకుండా చేశారట. రాత్రివేళ ఒక సభనుంచి తిరిగి వెళ్ళేవారిమీదపడి చితుక కొట్టారట. మరొకచోట ఒక ప్రముఖ కమ్యూనిస్టు గేటుమీద కెక్కి "అంతా కొట్టనా, నేను అహింసావాది ననుకున్నావా? ఇదుగో కాలో నిన్నేమి చేస్తానో!" అని ఒక సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకుడిని దూషించాడట. పట్టపగలు బజారులోపడి దుకాణదారులను కొట్టారట. కమ్యూనిస్టుల చర్యలవల్ల అంతర్యుద్ధం వచ్చేటట్లుందట — పట్టాభిగారు జైలునుంచి బయటకి వచ్చేనాటికి.

"అలాంటి పరిస్థితులలో అమాయకులైన ప్రజలకు నేనివ్వవలసిన సలహా ఏమిటి? దెబ్బలు తిని చావండని చెప్పనా? తలవడి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు తల ఒగ్గమని చెప్పనా? ఆత్మరక్షణకోసం కాంగ్రెసు ప్రచారకులు తమ వెంట కర్రలు తీసుకొని పోవచ్చునని నేను సలహా యిచ్చాను."

అని పట్టాభిగారు "వివరీకరించా"రు. అసలు ఇద్దరు వ్యక్తుల మధ్య గాని, రెండు పార్టీల మధ్యగాని, దెబ్బలాటలు - కొట్లాటలూ ఎందుకు వస్తాయో ఊహించగల స్థితిలో ప్రజలు లేరను కొంటున్నారు పాపం పట్టాభిగారు. "కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ప్రజలు తల ఒగ్గకపోతే" పట కమ్యూనిస్టులు దౌర్జన్యం చేస్తున్నది? కమ్యూనిస్టు సిద్ధాంతాల మాట అటుంచి, ఏ సిద్ధాంతాలనైనా ప్రజలచేత ఒప్పించడానికి సాధనం కర్రలూ బరిసెలూ కావని పదేళ్ళ బాలుడు సహితం తెలుసుకోగలడే! అటువంటప్పుడు యుద్ధంవల్ల కమ్యూనిస్టు పార్టీ వైఖరి గురించీ, ఆగస్టు ఘటనల పోరాటను గురించీ, ముస్లింలీగ్ కోరే పాకిస్తాన్‌ను గురించి ప్రజల అభిప్రాయాలను మార్చడానికి కమ్యూనిస్టులు కర్రలూ బరిసెలూ ఉపయోగించారనడం ఎంత హాస్యాస్పదమో ఆ బుద్ధి పరిజ్ఞానికం అర్థం చేసుకోగలరు. కృష్ణా జిల్లాలోనేకాదు, అన్ని జిల్లాలలోను, కమ్యూనిస్టులు ప్రజలకు అండగా నిలబడి ప్రజా శత్రువుల నెదుర్కొన్నందుకే ఘర్షణలు వచ్చాయి; వస్తున్నాయి. ఈ విషయం ఆయా గ్రామాల వారందరికి తెలుసు. పట్టాభిగారు జైలునుండి విడుదలై వచ్చాక నిలవ వ్యాపారస్థుల తరఫున, గ్రామపెత్తందార్ల తరఫున వకాలతుపుచ్చుకొని కమ్యూనిస్టులమీద యిలా హేయమైన నిందారోపణలు చేయటం ప్రారంభించాక దొంగ వ్యాపారం చేసేవారూ, అవినీతిపరులూ, "ప్రజాశక్తి" పత్రికమీద మాననష్టం దావాలు వేయటం ఎక్కువైందనే సంగతి (ఇంతవరకు నాలుగునోటీసులు వచ్చాయి) తెలుసుకుంటే ఎవరు ప్రజలకు మిత్రులో, ఎవరు ప్రజలపై దౌర్జన్యం చేసేవారో స్పష్టమవుతుంది. పట్టాభిగారు ఉదహరించిన ఘటనలను గురించి నిజముగా నిష్పాక్షికమైన విచారణచేస్తే, దౌర్జన్యం చేసినది కాంగ్రెసు బురఖాలు వేసుకున్న రౌడీలు, తాగుబోతులు తప్ప మరొకరు కారని రూఢి అవుతుంది.

అంతేకాదు. పట్టాభిగారు తన ప్రకటనలో ఒకవైపు "సరాయి ప్రభుత్వంతో బాహాటంగా చేతులు కలుపకపోయినా, దాని రక్షణక్రింద అంతర్యుద్ధాన్ని రెచ్చగొట్టి" నట్లు (కమ్యూనిస్టులు) ఆరోపిస్తూ, మరోవైపున "కమ్యూనిస్టు ముఖ్యులలో పది పదిహేనుమందికి మూడేసివందల రూపాయలు చొప్పున జుల్మానాలు విధించబడ్డాయి" అంటున్నారు. నిజంగా సరాయి ప్రభుత్వంయొక్క రక్షణ ఉంటే, జుల్మానాలెందుకు విధించబడతాయో పట్టాభిగారికే తెలియాలి!

ఇక కాంగ్రెసుపాలసీ విషయం. "గాంధీజీ నాయకత్వం క్రింద కాంగ్రెసు అహింసా సిద్ధాంతాన్ని ఒక రాజకీయసాధనగా మాత్రమే అంగీకరించింది. మత విశ్వాసంగా కాదు" అంటున్నారు, డాక్టర్‌గారు. ఇది నిజమే కావచ్చు. ఒక తోటి రాజకీయపార్టీపట్ల దౌర్జన్యం ప్రయోగించవచ్చునని వాదించడానికి, దీన్ని ఒక అర్థంమొయిగా ఉపయోగించుకో జూస్తున్నారు. 25 సంవత్సరాలుగా కాంగ్రెసు దేశస్వాతంత్ర్యంకోసం ప్రజల్ని సమీకరించుతోంది. కోట్లాది ప్రజలు సంపూర్ణ స్వాతంత్ర్యంకొరకు ఎన్ని త్యాగాలైనా చేయడానికి సిద్ధంగా వున్నారు. అహింసావిధానాన్ని ఒకసాధనగానే ఉపయోగించాలని కోరుతారు. కాని ఎందుకు? స్వాతంత్ర్య సిద్ధికి! కాని పట్టాభిగారు బోధించే "ఆత్మరక్షణ" సిద్ధాంతం స్వాతంత్ర్యసిద్ధికికాదు; కమ్యూనిస్టుల్ని సాధించడానికి.

కార్యసాధనకు సరాయి ప్రభుత్వంమీదకు కాంగ్రెసు అహింసావిధానాన్ని అవలంబిస్తూ న్నప్పుడు, ఒక తోటి దేశభక్త పార్టీమీద కర్రలు వుపయోగించవచ్చుననడం దేశ స్వాతంత్ర్యానికి యిది ఎలా దారితీయగలదో, కాంగ్రెసుపాలసీఎలాకాగలదో, దురూహ్యం.

ఎన్నికల ప్రచారం తీవ్రంగా సాగుతూన్న రోజులివి. పట్టాభిగారు ఇకముందు కూడా యిలాగే స్వాతంత్ర్య లక్ష్యాన్ని వెనక్కునెట్టి కమ్యూనిస్టులమీద కర్రలు ఉపయోగించవచ్చునని పురిగొల్పితే, కాంగ్రెసు - కమ్యూనిస్టు అనుచరుల మధ్య - ప్రజలమధ్య — అంతర్యుద్ధం, రక్తపాతం తప్పదు. పోలీసులకు చేతినిండాపని దొరుకుతుంది. పౌరసత్వ హక్కులకు తీరని భంగం వాటిల్లుతుంది, అన్ని పార్టీలకూ యిది తీరనినష్టమే. ఈ ప్రమాదాన్ని పట్టాభిగారు గుర్తిస్తారా?

బందరు కాలేజీ ప్రిన్సిపాలు నిరంకుశ చర్యలు

[ఇదివరకు కాలేజీలో విలోపములు, విద్యార్థులకుజరిగే అన్యాయములు తెలియపరుస్తూ ప్రజాశక్తిలో వ్యాసము ప్రకటింపబడింది. దీనిమీదట కాలేజీ కమిటి చర్చించి, దానిలోని విషయములను గురించి ప్రిన్సిపాలుగారి వంజాయిషీ అడిగి, పరిస్థితులను చక్కబరచవలసిందిగా నిశ్చయించారు. అప్పటి నుండి ప్రిన్సిపాలుగారికి మరీ ఉక్రోషం పెరిగింది.]

సోదరీ సోదరులారా!

బందరు హిందూ కాలేజి ప్రిన్సిపాలుగారి నిరంకుశ చర్యలు రోజురోజుకు మితిమీరి పోతున్నవి. ఈ సంవత్సరం యిప్పటికప్పుడే చాలమంది మీద దౌర్జన్యాన్ని సాగించారు. క్లాసులోని బల్లలు మార్చి పెట్టబడినవని ప్యూను రిపోర్టు చేయగానే, విచారణములు కనుక్కోకుండానే ఒక విద్యార్థిని పట్టుకొని కొట్టి, పంపేయించారు. మరొక విద్యార్థికి బహుస్వల్ప నేరానికి టి. సి. యిచ్చి పంపారు. క్రితం సంవత్సరం వెళ్ళగొట్టబడిన డి. నాగభూషణం, యు ఆర్. యమ్. ప్రసాద్, శారద అను ముగ్గురిలో ప్రసాద్‌ను మాత్రమే యీ సంవత్సరము చేర్చుకుంటా నన్నారు. మిగిలినవారి విషయంలో మొండిచెయ్యి చూపెట్టారు. కాలేజి సెక్రటరు ఒకరు చనిపోయినప్పుడు విచార సూచకంగా ఒకరోజు సెలవు యివ్వమని విద్యార్థులడిగితే, నిరాకరించి కాలేజిని పనిచేయించారు. ఈ కాలేజి నుంచి ఒకలెక్చరరుగారు లీడరుగా రివర్సిటీకి ఇంగ్లండు వెళ్ళుతుంటే, వారికి పార్టీ ఇవ్వటానికివిద్యార్థులు ప్రయత్నిస్తే దానిని పూర్తిగా వ్యతిరేకించటమే, గాకుండా దానికి తలపెట్టిన వారిమీద కత్తిగట్టారు.

అంతేగాకుండా 6-10-45 తేదీన జిల్లా విద్యార్థిసంఘ కార్యదర్శి యగు రామకృష్ణారావును కాలేజి నుంచి బయటకు పంప నిశ్చయించుకొని, అతని తండ్రికి మీ అబ్బాయి క్లాసు వర్కులో రెగ్యులర్‌గా లేడనీ, కమ్యూనిస్టు కార్యకలాపములతో సంబంధం కల్గి వుంటున్నాడనీ, కనుక మీ అబ్బాయిని కాలేజి నుంచి బయటకు పంపదలచుకున్నాను, వచ్చి టి. సి. తీసుకొని వెళ్ళవలసినదని వ్రాశారు. తరువాత రామకృష్ణారావు తండ్రిగారువచ్చి ప్రిన్సిపాలుగారితో మాట్లాడారు. మా అబ్బాయి ప్రవర్తనమనుగూర్చి అభిప్రాయమనుగూర్చి విచారించానంది! మీరు వ్రాసిన రీతిగా లేదండి. ఆ రకంగా మీ కేమన్నా రిపోర్టులుంటే చెప్పండి" అని అడిగారు. అలాంటి రిపోర్టులేమీ లేవని ప్రిన్సిపాలుగారు ఒప్పుకోవలసి వచ్చింది. కానియితనిని కాలేజీలో వుంచదల్చుకోలేదని నిర్మొహమాటంగా చెప్పారు.

గేమ్సు కమిటీ తంతు

రామకృష్ణారావును వెళ్ళగొట్టటానికి అసలు కారణమేమంటే, 6-10-45 తేదీన కాలేజి గేమ్సు కమిటీ మీటింగు జరిగింది. విశ్వవిద్యాలయ ఆటల పోటీలకు టీము పంపే విషయముచర్చకువచ్చినప్పుడుక్రికెట్‌టీమును పంపడానికి ప్రిన్సిపాలుగారు యిష్టపడలేదు. రామకృష్ణారావు తప్పక పంపాలని కోరాడు. ప్రిన్సిపాలుగారు క్రికెట్ విదేశీయ ఆటనీ, అధ్వాన్నపు ఆట అనీ, మంచి ఆటగాండ్రు లేనిదిచేవో చౌకబారు కారణాలు చెప్పితే రామకృష్ణరావువాటన్నిటికి సరియైనజవాబిస్తూ పంపకపంపాలని కోరాడు. ఆరోజునే రామకృష్ణరావుతండ్రికిఉత్తరంతాకారుప్రిన్సిపాలు. ఇన్ని సంవత్సరములనుంచీ గేమ్సు కమిటీని తమ జేబు సంస్థగా వుంచుకుంటున్నారు. ఇప్పుడే యీవిద్యార్థి యీరకంగామాట్లాడాడు, రేపు బడ్జెటు సమావేశంలో ఏ కొంప ముంచుతాడో-అని బయటకు పంపుటకు నిశ్చయించుకున్నారు.

స్వతంత్రాభిప్రాయము లుండరాదా?

ఈ విధంగా, స్వతంత్ర అభిప్రాయములను కల్గియున్నంత మాత్రాన, ఆయన చేస్తున్న అవకతవకలను గూర్చి మాట్లాడినంతమాత్రాన విద్యార్థుల జీవితాలను పాడుచేస్తున్నారు ప్రిన్సిపాల్‌గారు. స్వతంత్ర రాజకీయఅభిప్రాయములుకలిగియుండుటే మహాపరాధముఖంది. విద్యార్థి వ్యక్తిగతాభిప్రాయములను కల్గియుండవచ్చునని చెప్పినంతమాత్రంచేత శారద అనే విద్యార్థి కాంగ్రెసు వర్కరుకు వెళ్ళగొట్టాడు. దేశంలో రాజకీయచైతన్యం ఎంతో అభివృద్ధియైన యీరోజుల్లో ప్రతి విద్యార్థి ఏదో ఒక రాజకీయపార్టీ అనుకూలుడుగా వుండడం సహజం. వ్యక్తిగతాభిప్రాయములను సహితం సహించకపోవటంలో బ్రిటిషు సామ్రాజ్యవాదులకన్నా యీయనదే పయిచేయి. 1937 సంవత్సరమునుంచి నేటి

(మిగతా 11వ పేజీలో)

ప్రజాస్వామ్య హక్కులను సాధించుకోవాలి

పోలేపెద్ది నరసింహమూర్తి

కార్మికసంఘాలను గుర్తించమని ప్రభుత్వాన్నిగాని, యజమాన్లనుగాని అడుగుతున్నామంటే, ఆసంఘాలలోని ప్రజలహక్కులను సంపాదనకే. ఇలాంటి ప్రజాతంత్ర సమ్మతమైన రికగ్నిషన్ కార్మికుల పోరాటానికి, సంఘాభివృద్ధికి తోడ్పడుతుంది. దీనిని సంపాదించుకోటానికి తీవ్రమైన కార్మిక పోరాటం అత్యవసరం. కార్మికుల సమీకరణను వదిలేసి, యజమానుల దయమీద ఆధారపడి సంపాయించుకొనే రికగ్నిషన్, అనేక నిరోధాలనుకల్గిస్తూ కార్మికుల పోరాటాన్ని శాశనం చేస్తుంది. యూనియన్ను యజమానుల చెప్పుచేతల ప్రకారం నడిచే యూనియన్‌గా తయారుచేస్తుంది.

గత చరిత్ర

తమ పోరాటాలకు సహాయపడే రికగ్నిషన్ను సంపాయించుకోవాలన్న ఆశయంతో 1929 - 32, 37 - 38 సంవత్సరాలలో దేశమంతటా జరిగిన రైల్వే సమ్మె పోరాటాలలో కార్మికులు రికగ్నిషన్ను ప్రధాన కోర్కెగా పెట్టుకొని పోరాడారు. ఈ పోరాటాల ఫలితంగా అఖిలభారత రైల్వేమన్స్ ఫెడరేషన్ యొక్క మితవాద నాయకత్వం 1937 — 38 సంవత్సరాలలో అనుబంధ సంఘాలన్నిటిని రైల్వే కంపెనీ యజమాన్లు గుర్తించునట్లుగా చేయవలసిందని రైల్వే బోర్డుతోరాయబారాలు జరుపక తప్పిందికాదు. కార్మికవర్గాన్ని, వారి సంఘాలను, ధనికవర్గ దోపిడీదార్ల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడేలావుంచడమే మితవాదుల యొక్కముఖ్య పంథా. కాబట్టి, ప్రజాతంత్ర సమ్మతంగా వుండే రికగ్నిషన్ని పొందాలనేవిషయం వారి కక్కర్లేదు. రికగ్నిషన్ కోసం వారు రైల్వే కార్మికులబలాన్ని ఆందగాతీసుకొని రాయబారాలను జరుపలేదు. స్పష్టమైన రికగ్నిషన్ షరతుల ప్రణాళికను తయారుచేసి, కార్మికులలో దాన్నిమనరించి ప్రచారం చేయనేలేదు. అవిధంగా రైల్వేబోర్డుమీద వత్తిడిని ఎక్కువచేయలేదు. దీనంతటి ఫలితంగా రైల్వేబోర్డు చొరవతీసుకొని, రైల్వే కార్మికుల పోరాటాన్ని బలహీనపర్చే రికగ్నిషన్ షరతులను తయారుచేసి, మితవాద నాయకులచేత అంగీకరింప జేసింది.

బోర్డుపేచీ మితవాదులకుసాకు

రైల్వేబోర్డు ప్రసాదించిన రికగ్నిషన్ యెలాంటిది? దీని విజవ్వరూపాన్ని తెలుసుకోవటం అవసరం.

మొదటిషరతు: రైల్వే స్టాఫ్ వంతటిని 8 తరగతులుగా విభజించారు. ప్రతి తరగతిలోను, నూటికి 25 వంతులు స్టాఫ్ సభ్యులై ఉండాలి. ఈ సభ్యత్వం లేని తరగతులలోని స్టాఫు యొక్క ఉమ్మడి యిబ్బందులను, యూనియన్ రైల్వే మేనేజరు ఎదుటపెట్టకూడదు. యూనియన్ సభ్యుడుకాని వర్కరు యొక్క వ్యక్తిగతమైన యిబ్బందిని గురించి జోక్యం కలిగించుకోకూడదు. కార్మికులలో యూనియన్‌పై వ్యతిరేకతను రెచ్చగొట్టి, యూనియన్‌ను విచ్ఛిన్నంచేయుటకు యీ షరతు చక్కగా సహాయపడుతుంది. దీనికి లోబడి యూనియన్, నూటికి 25 వంతుల సభ్యత్వం లేకుండా వుండే తరగతుల స్టాఫ్ సమస్యలను పట్టించుకోకుండావుంటే, వారందరు యూనియన్నుంచి వెంటనే దూరమౌతారు. యూనియన్‌ను ద్వేషిస్తారు. పనివారల సమస్యలపై పోరాడవలసిన ముఖ్య కర్తవ్యాన్ని ఎప్పటికప్పుడు బుట్టదాఖలు చేయజూచే మితవాద నాయకులు, "మీరు సభ్యులు కారు, మీ యిబ్బందులను గురించి ఆందోళన చేయటానికి వీల్లేదు." అని కార్మికులకు బెదుర్లు పెడుతుంటారు.

వాగ్బంధనం

రెండవ షరతు: యూనియన్ తరఫున ప్రకటించబడు పత్రికలలో, కరపత్రాలలో, పనివారలకు జరుగు అన్యాయాలను గురించి ముందుగా ప్రకటించకూడదు. యూనియన్ అధికార్లతో సంప్రదింపులు జరిపిన ఫలితంగా, అధికార్లు యిచ్చే సమాధానాల సారాంశమునే ప్రకటిస్తుండాలి. ఇది స్పష్టంగా పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టడం తప్ప మరేమీ కాదు. అధికార్లుచేసే అక్రమాలనుబట్ట బయలు చేయడానికి కార్మికులకుగల ఆందోళనా హక్కును యిది నాశనంచేస్తున్నది. కార్మికులను అనుదినం అనేక అక్రమాలకు, కష్టాలకు గురిచేసి వారికిగల చిన్నచిన్న హక్కులను సహితం నాశనంచేయుటకు, అధికార్లకు యీ షరతు పూర్తి అవకాశాన్నిస్తున్నది. అధికార్లు తమ యిష్టం వచ్చినట్లు నిరంకుశ చర్యలన్నిటిని చేయవచ్చు. కాని కార్మికులు వాటిని గురించి ప్రపంచానికి తెలుపుకోకూడదు. ఇదిధనికవర్గంయొక్క న్యాయవిధానం!!

అంతులేని తంతు

మూడవ షరతు: పనివారల యొక్క వ్యక్తిగత యిబ్బందులను, సమిష్టి యిబ్బందులను, యూనియన్ ప్రెసిడెంటు లేక ప్రధాన కార్యదర్శి లేక సెంట్రల్ కౌన్సిలులోని కొద్దిమంది సభ్యులతోగూడిన కమిటీమాత్రమే పెద్దఅధికారియైన జనరల్ మేనేజరుఎదుట పెట్టాలి. ఇదిజరిగేముందుగా పనివారలక్రింది అధికారి మొదలుకొని పై అధికారివరకు పెటిషన్లు పెట్టుకోటం, అధికార్లనుంచి జవాబులను పొందటం మొదలైన కర్మకాండ నంతటిని పూర్తిచేసుకొని వుండాలి. స్థానిక కష్టాలను గురించి యెప్పటికప్పుడు కింద వుండే జిల్లా అధికార్లతో సంప్రదింపులు సాగించే హక్కును రైల్వే మేనేజర్లు యెక్కువ సభ్యత్వాన్ని కలిగి బలంగావుండే బ్రాంచెస్‌కు కూడా యివ్వాలని రైల్వేబోర్డు స్పష్టంగా చెప్పింది. కాని యీ విషయాన్ని స్థానిక మేనేజర్లయొక్క స్వేచ్ఛకు వదిలేసింది. ఈ షరతులోని వుద్దేశ్యం, కార్మికుల యిబ్బందులను పరిష్కరించటమేకాదు. అనలు సంప్రదింపులకు రానివ్వకుండా చేయాలని; అనిధంగా పనివారల యిబ్బందులను పరిష్కరించటమనేదిలేకుండా చేసేనిపుణత్వమని. వెంటనే యూనియన్ యిబ్బందులను తీసుకొని ఆందోళనచేసేందుకు ఏమీ అవకాశంలేదు.

సమ్మె హక్కు సున్న

నాల్గవషరతు: అకస్మాత్తు, అశాస్త్రీయ సమ్మెలను యూనియన్ అనుమతి లేకుండా సాగించిన కార్మికులకు యూనియన్ తోడ్పడకూడదు. వారు యూనియన్ సభ్యులుగా వుంటూ అనుభవిస్తున్న అర్హతల నన్నిటిని రద్దుచేయవలెను. దీనివల్ల కార్మికులయొక్క సమ్మెహక్కు నాశనంచేయబడ్డది. పైపెచ్చు సమ్మెలు సాగించిన కార్మికుల సభ్యత్వపు అర్హతలను రద్దుచేయమని, అంటే సస్పెన్షన్లు, ఎక్స్‌పల్షన్లు మొదలగు కఠినమైన డిసిప్లినరీ చర్యలను తీసుకోమని, యూనియన్ని ప్రోత్సహించటం యిది.

ఇవీరైల్వేబోర్డు తయారుచేసినరికగ్నిషన్ షరతులు. కార్మికుల యిబ్బందులను గూర్చి అధికార్లతోసంప్రదింపులు చేసే విషయంలో యూనియన్‌కు కొద్దిపాటి అవకాశాలనుకూడా లేకుండా చేయటం ఒకటి. యూనియన్ ఆందోళనను, పోరాటాలను సాగించనివ్వకుండా చేయటం రెండవది. యూనియన్ కార్మికుల పోరాటాలపై దెబ్బకొట్టటానికి మూడోది. క్లుప్తంగా యీ షరతుల సారాంశం యిదీ: ఇవి నిజానికి రికగ్నిషన్ షరతులు కావు. యూనియనూ, కార్మికులూ తమకు పూర్తిగా లోబడివుండటానికి అధికార్లు పెట్టిన షరతులు. యీ షరతులను అంగీకరించి పనిచేసే యూనియన్, కార్మికుల వుద్యమాన్ని అణచటంలో అధికార్ల యేజెంటుగా పనిచేయకతప్పదు.

దేముడు వరమిచ్చినా-

మితవాద నాయకులకు కార్మికుల పోరాటం అక్కర్లేదు కార్మికవర్గం ధనికవర్గంయొక్క దయమీదనే యెల్లప్పుడూ ఆధారపడి వుండాలి. ఇదీ వారి ప్రధాన సూత్రం. అందువల్ల యీ షరతులను భగవత్ప్రసాదంలాగ, యెంతో ప్రీతితో మితవాదనాయకులు అంగీకరించారు. ఈషరతులే ఎంతోఅధ్వాన్నమైనవనుకుంటున్నాం. కానిఎం.ఎస్ఎం. రైల్వే మేనేజరు, తన రైల్వే యూనియన్‌కురికగ్నిషన్ యిచ్చేవిషయంలో, సొంత తెలివి తేటలు ఉపయోగించాడు. కమ్యూనిస్టు సూత్రా లనుసరించి యూనియన్ పని చేయకూడదనే కొత్త షరతును కూడా చేర్చాడు. స్థానిక యిబ్బందులనుగూర్చి జిల్లా అధికార్లతో సంప్రదించే హక్కును బలంగావుండే బ్రాంచెస్ కు యివ్వవచ్చునని రైల్వేబోర్డు అంటే, యితడు ఆహక్కును బ్రాంచెస్‌కు యివ్వనేలేదు. జి. ఐ. పి., ఎన్. ఐ. ఆర్ మొదలైన యూనియన్లలోని బ్రాంచెస్‌కు యీ హక్కు వున్నది.

మితవాద నాయకుల కుతర్కం

పరమ అధ్వాన్నంగావున్న యీ షరతును, మితవాద నాయకులు నవీన్వత్యంలేకుండా అంగీకరించి వచ్చి, యూనియన్ చేతకూడా అంగీకరింప చేయుటకు సెంట్రల్ కౌన్సిల్‌లో చర్చకు పెట్టారు. కొంతమంది సభ్యులు "కమ్యూనిస్టు సూత్రాలపై యూనియన్ నడవకూడదు" అన్న షరతును వ్యతిరేకించారు. ఈషరతును యూనియన్ అంగీకరించ కూడదన్నారు. ప్రెసిడెంటుగావున్న గురుస్వామిగారు (ప్రస్తుతం వాయిస్తు పూర్వం ప్రధానకార్యదర్శిగావున్న జి. కృష్ణమూర్తిగారు "కార్మికవర్గంతో కూడుకున్నది కమ్యూనిజం, దౌర్జన్యం జేసిన నోషలిజం. మీరు దౌర్జన్యాన్ని అంగీకరించకుండా, మీకు అభ్యంతరమేముటు?" అని దానిని సమర్థించారు. ప్రతిదీ ఈ సూచిన అభ్యంతరాలనుతోసిపుచ్చారు. ధనికవర్గం తమ దోపిడీ విధానాన్ని నాశనం చేసేది కాబట్టి కమ్యూనిజంయొక్క పేరు వింటేనే బెదురుతుంది. కార్మికోద్యమ నాయకులమని చెప్పుకుంటూన్న వీరు, ధనికవర్గం తమ దోపిడీ కాబట్టే ప్రజాసామాన్యాన్ని విముక్తిచేసే కమ్యూనిజంవల్ల ఎందుకు బెదరాలి? జిల్లాఅధికార్లతోసంప్రదించే హక్కు, మ బ్రాంచెస్‌కుండాలనికోరారు పైప్రతినిధులు, మితవాదనాయకులు దీనినికూడావ్యతిరేకిస్తూ, యీహక్కువున్నదగ్గరనుంచి బ్రాంచి కార్యదర్శి యేదోరాస్తాడు. జిల్లాఅధికార్లువ్యతిరేకిస్తారు, అక్కడనుంచి తగాదాలురావటం, సమ్మెలకు దారితీయటం జరుగుతుంది. అన్నారు. ఈహక్కు వుండటంవల్లనే జి. ఐ. పి లో, ఎన్. ఐ. ఆర్ లో సమ్మెలు వచ్చినాయి అన్నారు.

యూనియన్ ఆందోళన

మితవాదనాయకత్వం యొక్క ఈ సంకుచిత వైఖరిని లెక్కచేయకుండా, బ్రాంచెస్‌కు కూడా సంప్రతింపు హక్కు ఉండాలని, యూనియన్ ప్రెసిడెంటు కార్యదర్శులు ఒక్క మేనేజరుతోనే కాకుండా, అధికార్లందరితోనూ సంప్రదించే హక్కుండాలని తీవ్రమైనఆందోళనసాగించారు. దీనికికొంతవరకు అధికార్లు లొంగివచ్చి, ప్రెసిడెంటు, ప్రధాన కార్యదర్శులు మేనేజరుకు సహాయంగా ఉండే డిపార్టుమెంటల్ అధికార్లతో కూడా సంప్రతించే హక్కునుమట్టుకు గుర్తించారు. జిల్లా అధికార్లతో వీరుగాని, బ్రాంచెస్‌గాని సంప్రతించే హక్కును అంగీకరించలేదు. పైపెచ్చు యజమానులు ఒక కుంటియెత్తు యెత్తారు. యూనియన్‌కు వ్యతిరేకంగాపెట్టిన కంపెనీ స్టాఫ్ కమిటీలలో యూనియన్‌కు రెండేసి స్థానాలిస్తామన్నారు. స్టాఫ్‌కమిటీల ద్వారా సంప్రతించుకుంటూ వుండవచ్చన్నారు. ఈ విధంగా యూనియన్ యొక్క ప్రాధాన్యతను నాశనంచేయ చూచారు. దీనిని యూనియన్ నిరాకరించింది.

పనివారల యిబ్బందులను గురించి ముందుగాప్రకటించగూడదన్న షరతును ఆధారంగా చేసుకొని రైల్వే మేనేజరు కరపత్రాలద్వారా యూనియన్ సాగిస్తున్న ఆందోళనను అరికట్ట చూచాడు. రాయచూరు సెక్షన్‌లోని యిన్‌స్పెక్టరు పనివారలపట్ల యెంతో కాలంనుంచి అతి క్రూరంగాప్రవర్తిస్తుంటే, గుంటకల్ బ్రాంచి "రాయచూర్ సెక్షన్‌లో మరొక హిట్లర్" అని ఒక కరపత్రాన్ని ప్రకటించింది. ఆ దెబ్బతో రైల్వేమేనేజిమెంటులో భూకంపంలాగ బ్రహ్మాండమైన చలనం పుట్టిందిడిపార్టుమెంటల్‌గాయెంక్వయిరీలమీద యెంక్వయిరీలుజరిగినయి. దీనంతటిఫలితంగా యిన్‌స్పెక్టరు వెనుకటిబుద్ధి మార్చుకొని, పనివారలతో మంచిగా వుండటం ప్రారంభించాడు. కాని రైల్వేమేనేజరు

(మిగతా 10వ పేజీలో)

"ముందడుగు" ప్రదర్శనం

విచ్ఛిన్నకారుల పన్నాగాలు

పెదపాడులో యీ నెల 16 వ తారీఖున (దసరా పండుగ రోజు) "ముందడుగు" నాటకం "పెదపాడు హరినారాయణ నాట్య మండలి" వారిచే ఏ. మధుసూదనరావుగారి దైరెక్షనులో ప్రదర్శింపబడెను. నాటకం వేయదలచినట్లు వారం రోజులు ముందుగా అన్ని గ్రామాలలోను ప్రచారం జరిగింది. కాని, నాటకం రోజున గారపాటి చినకనకయ్య కొత్త కాంగ్రెసువాదులు కొంతమంది తోకలని, నాటకం వేస్తే, మీనాటకానికి ముందుగా జనేహరికథ పెట్టిస్తామని, బుర్రకథ పెట్టిస్తామని బెదిరింపులు సాగించారు. నాటకంలో ఒక పాత్రధారియైన గుత్తా వెంకయ్య అనే ఆయనకు మాలపల్లెలో చిన్న దుకాణం ఉంది. 'వేషం వేయుట మానివేస్తావా లేకపోతే నీ దుకాణం దోపిడీ చేయించమంటావా?', అని కనకయ్య అతన్ని బెదిరించాడు. కాని ఎవరూ బెదరలేదు. కనకయ్య అనుచరు లొకరు ఒక యాక్టరుకి మద్యం. అతని మీద కూడా ఒత్తిడి తెచ్చారు. కాని యిన్ని జరుగుతున్నా, నాట్యమండలి వారు తమ ప్రయత్నాలను మానలేదు. ఇంతలో గ్రామపెద్దలు ఏపార్టీకి చెందనివారు కలుగజేసుకుని, కొత్త కాంగ్రెసు వాదులను యిది మీకు తగదని, మీరు చేసేపని చాలా అసహ్యమైనదని అని మందలించారు. కొత్త కాంగ్రెసువాదులు "ముందడుగు" నాటకం షాహుకార్లను దుమ్మెత్తి పోస్తుందట, అందుకని వేయగూడదని కనకయ్య వర్గం ప్రచారం సాగించారు. కాని, "హరినారాయణ నాట్యమండలి" వారు మీరు నాటకంలో ఉన్న తప్పును ఒక గంటకు అదురావనగా చూపితే, నాటకం ఆపువేస్తామని చెప్పారు. సమాధానం లేదు. అసలు అంతటి కారణం నాటకసమాజంలో దాదాపు 40 మంది సభ్యులున్నారు వీరంతా ఒకే మాటమీద, ఒకే సంఘంగా ఉన్నారు. కమ్యూనిస్టులు. వారి సానుభూతిపరులు యెక్కువగా ఉన్నారు. ఎటాగయినా వీరిని ఐక్యతగా వుండకుండా చీలతీయాలని ప్రయత్నం చేశారు కాని ఐక్యతతో ఎదుర్కోవడంవల్ల వారి పన్నాగాలు సాగలేదు. నాటకం రోజున ప్రజలను రానీయకుండా చేయుటకు దెబ్బలాటలు జరుగుతాయని, ఖూనీలు జరుగుతాయని ప్రచారంచేశారు. నాటకంరోజు రాత్రి 12 గంటలకు పోలీసు వచ్చేటట్టువేత్తయచేత లోక్యం కలిగించుకొనేలా చేయడానికి కూడా ప్రయత్నించారని తెలుస్తోంది.

ఈ విచ్ఛిన్నకులను పెదపాడులోఉన్న ఆబాలగోపాలం చాలా అసహ్యించుకున్నారు. వీరు కాంగ్రెసురంగు పూసుకొనుటవల్ల ప్రజలలో కాంగ్రెసు అంటే చెడు అభిప్రాయము కూడా ఏర్పడుచున్నది నాటకం ఆరోజున రాత్రి సరిగ్గా 10½ గంటలకు ప్రారంభమైనది. సుమారు 6 వేలు ప్రజలు చూచి ఆనందించారు. స్త్రీలు నగంమంది ఉంటారు. నాటకం ఆసాంతంవరకు ఎట్టిగలభా లేకుండా వాలంటీర్లు బాగా పాటుపడ్డారు. ప్రతివారు కూడా యిది తమ జీవితమునకు సంబంధించిన ఘట్టాలుగా భావించి నిశ్శబ్దముగా కూర్చున్నారు.

నాటకం మధ్యలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు గారపాటి సత్యనారాయణగారు "ముందడుగు" యొక్క నీతిని చెప్పి, మీ రైతుబిడ్డలకు యెదురులేదనియూ, వారెటువంటి పనైనా అవలీలగా చేయగలరనే సత్యాన్ని మీ బిడ్డలు మీ ముందు రుజువు చేస్తున్నారని వివరించారు. మీ అందరికష్టాలు పోవాలంటే, "ముందడుగు"యొక్క లాభాన్ని పొందాలంటే మీరందరు రైతుసంఘంలోచేరి ఎర్రజెండా చేపట్టి ముందుకు పురకలువేసుకుంటూ పోవాలి అప్పుడు మనలను ఎదుర్కొనే శక్తి ఎవరికీ ఉండదన్నారు. నాటకం చాలా బాగా ప్రదర్శించినందుకు సమాజాన్ని అభినందించారు.

దినపత్రిక నిధి వసూళ్లు

క్రిందటి సంచికలో ప్రకటించిన మొత్తం: రు. 85,816 10 3

కృష్ణాజిల్లా

బెజవాడ టౌన్

శ్రీ వేదాంతకవి	5 0 0

గన్నవరం తాలూకా

శ్రీ నాగళ్ళ శ్రీరామారావు కాటూరు,	400 0 0

నందిగామ తాలూకా

దావ రామలింగయ్య వీరులపాడు	116 0 0
ఆర్. సత్యనారాయణ జగ్గయ్యపేట	10 0 0

బందరు టౌన్

పినపాల వెంకటేశ్వరరావు	25 0 0

విశాఖ జిల్లా

శ్రీ మాటూరు సూర్యప్రకాశలింగం విజయనగరం	300 0 0

చీపురుపల్లి తాలూకా

కొండాల రామస్వామి గుమ్మపేట	5 0 0

గుంటూరు జిల్లా

రేపల్లె తాలూకా

శ్రీ దేవభక్తుని బాపారావు-పల్లికోన	1,116 0 0
మోటూరు పరంధామయ్య వెల్లటూరు	1000 0 0
బి. వి. శేషయ్య - రేపల్లె	100 0 0

తెనాలి తాలూకా

లావు సుబ్రహ్మణ్యం, గ్రావ	1 116 0 0
యం. రామారావు, తెనాలి	500 0 0
మండవ వెంకటేశ్వర్లుఅన్నవరపుపాడు	400 0 0
లోయ లక్ష్మీనారాయణ, తెనాలి.	25 0 0

నర్సరావుపేట తాలూకా

కామన యల్లమందయ్య గోరంట్లవారిపాలెం	1000 0 0
పోపూరి సుబ్బారావు-యల్లపాడు	900 0 0

బాపట్ల తాలూకా

వేజండ్ల సత్యనారాయణ, జూపూడి	200 0 0
నక్కా వెంకటరావు ..	5 0 0
వ్యవసాయకూలీ కామ్రేడ్స్ ..	8 0 0

సత్తెనపల్లి తాలూకా

కొల్లి వెంకటరెడ్డి, వడవకొల్లూరు	116 0 0

గుంటూరు తాలూకా

తల్లం బ్రహ్మయ్య, దొండపాడు	20 0 0
కాలారి నరసయ్య, తాడికొండ	10 0 0

పల్నాడు తాలూకా

జేమ్సు పల్లాట్ల	15 0 0
కర్లపాడు బుర్రకథద్వారా	8 8 0
రామాపురం	2 0 0

గుంటూరు టౌన్

వాకా రామనయ్య	20 0 0

పశ్చిమగోదావరి

పిచ్చా వెంకటరత్నం. పెంటపాడు	50 0 0
మొత్తం	93,589-2-3

(9 వ పేజీ తరువాయి) అలాంటి కరపత్రాన్ని ప్రకటించటం రికగ్నిషన్ షరతులకు వ్యతిరేకమని, దానిని మాన్పించవలసిందని ప్రెసిడెంటుకు బాబుకాశారు. మరియొక తడవ అదే బ్రాంచి తంపెనీసృష్టించిన స్టాఫ్‌కమిటీలను విమర్శిస్తూ ఒకకరపత్రాన్ని ప్రకటించింది. ఈ కరపత్రమును ఉపసంహరించుకోవలసిన దని యూనియన్‌కు హెచ్చరిక చేశారు. వెంటనే సెంట్రల్ కౌన్సిలు సమావేశమయి, స్టాఫ్‌కమిటీలపట్ల యూనియన్ యొక్క అభిప్రాయమైన వ్యతిరేక వైఖరిని స్పష్టపరుస్తూ వైకరపత్రమును ప్రకటించటంలో, మేనేజిమెంటును అగౌరవపర్చే ఉద్దేశం యూనియనుకు లేదని తీర్మానించింది. గత్యంతరమేమీ లేకపోవటంవల్ల, మేనేజిమెంటు యీ తీర్మానాన్ని అంగీకరించి ఊరకున్నది. రాజమండ్రి బ్రాంచి ప్రకటించిన కరపత్రాల విషయంలోకూడ యిలాంటి హెచ్చరికలనే చేసింది. యూనియన్ వీటన్నిటికి లెక్కచేయకుండా ధైర్యంగా నిలబడుతున్నది. జరుగుతున్న అన్యాయాలను నిజస్వరూపంలో ప్రకటించేహక్కును నిలబెట్టుకుంటున్నది.

మనంకోరే రికగ్నిషన్ షరతులు

1. తరగతుల వారీగా కాకుండా, స్టాఫ్ మొత్తంమీద నూటికి 25 వంతుల సభ్యత్వముంటే చాలు. సమిష్టి, వ్యక్తిగత యిబ్బందులను అధికార్లు గమనించాలి.

2. ప్రెసిడెంటు, ప్రధాన కార్యదర్శి ఒక్క మేనేజరుతోనే కాకుండా, అధికార్లందరితోనూ సంప్రతించే హక్కుండాలి. జిల్లా అధికార్లతో సంప్రతించే హక్కు బ్రాంచెస్‌కుండాలి.

3. యూనియన్ పత్రికలలోనుకరపత్రాలలో పనివారలకు జరుగు అన్యాయాలను గురించి, ముందుగానే ప్రకటించుకునే హక్కుండాలి.

4. కార్మికుల సమ్మె హక్కును గుర్తించాలి.

5. కమ్యూనిస్టు సూత్రాల ననుసరించి యూనియన్ పనిచేయకూడదన్న షరతు, రైల్వేబోర్డు తయారుచేసిన రికగ్నిషన్‌లోలేదు కాబట్టి దానిని తొలగించాలి.

ఈ విధమైన రికగ్నిషన్ను పొందుటకు యూనియన్ తీవ్రఆందోళన సాగించాలి. కార్మికుల నందరిని సమీకరించాలి. ప్రస్తుతమున్న రికగ్నిషన్ షరతులు, పైవిధంగా సవరించబడేలాగ, బలమైన ఆందోళనను కార్మికులంతా చేసి న్యాయమైన తమ హక్కులను సంపాదించుకోవాలి.

గుంటూరుజిల్లా ముస్లింలీగ్ నిర్ణయాలు

★

గుంటూరుజిల్లా ముస్లింలీగు ప్రచారక కమిటీ ఈనెల 21వ తేదీన యం. ఏ వలాం బి. ఏ, బి. యల్. గారి అధ్యక్షతను సమావేశమయి ఈదిగువ తీర్మానాలుచేసింది.

రాబోయే ఎన్నికలలో వందమంది ఓటర్లు ఉన్న ప్రతి గ్రామానికి ఒక పోలింగుస్టేషను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

మొన్న తుపానువల్ల జిల్లాలో వివిధగ్రామాలలో జరిగిన నష్టాన్ని సరిగా అంచనావేసి అధికారులకు తెలియజేయాలని, నష్టపడినవారికి అన్నివిధాలా తోడ్పడానికి "రిలీఫ్ కమిటీలను" స్థాపించాలని లీగుసభ్యులను కోరారు.

(4 వ పేజీ తరువాయి) చెర్వుగండ్లు పూడ్చారు. తత్ఫలితంగా - 100 యకరాల పంటకు ప్రమాదం తప్పింది.

గొల్లప్రోలు గ్రామానికి సమీపంలో ప్రవహిస్తున్న గొర్రెకండికాల్వగట్టుకి (రైలు రోడ్డు దిగువ) ప్రతి సంవత్సరంగండికొట్టేప్రమాదం ఉంది. రైతుసంఘ ఆందోళనఫలితంగా గండి కొట్టకుండఅపుటకు వెదురు తడికలు వడేశారు. కాని వరదలకు అతడికలు కొట్టుకుపోయినాయి. గట్టుతెగితే, వందలకొలది యకరాల పంటకు నష్టమేగాక, రైలురోడ్డు తెగిపోతుంది. గట్టు గండివేయటానికి సిద్ధంగా వుందని తెలుసుకొని, రైతుసంఘ వర్కర్లు వెళ్ళి అప్పటిరైతుల సహకారంతో గట్టు తెగిపోతుండాఉండడానికి సమీపంలోవున్న చెట్లను. తంపను నరికి, గండివేయకుండా ఆపుచేశారు. తత్ఫలితంగా రైలురోడ్డుకు ప్రమాదంతప్పింది. గొల్లప్రోలు గ్రామానికి ముంపు తప్పింది. వందలకొలది యకరాలకు ప్రమాదం తొలగింది.

సవరణ

★

10-10-45 వ తేదీ ప్రజాశక్తిలో గుంటూరుజిల్లా వ్యవసాయకూలీసంఘం - రైతుకూలీ పామరజనంకొరకు పోరాటం అనే వ్యాసంలో 'వెంగపూడి రాజయ్యలాంటి భూస్వాములు వందలకొలది ఎకరాల బంజరు కూలీల కందకుండా కాజేశారు"

వెంగపూడి రాజయ్యగారు కూలీలపై కేసులుపెట్టి కూలీ ఉద్యమాన్ని నాశనం చేద్దామని కత్తికట్టిన వారిలో ఒకరు. కాని వారు స్వయంగా బంజరు అందకుండా కాజెయ్యలేదు.

జయంతప్పదు

●

(5 వ పేజీ తరువాయి) ఈ ప్రకటనను ఆచరణలో పెట్టాడు. డాక్టరు సొకర్నో ప్రభుత్వంలో షెరబ్బు ది కాబినమంత్రి. ఇతని దగ్గరకు వెళ్ళి ఏమేమి సౌకర్యాలు కావాలో మాట్లాడమని అడిగితే, మాకు మీతో పని లేదు, జపాన్ వారితోనే మేము తగు ఏర్పాటు చేసుకుంటామని జవాబు చెప్పాడు. ఈవిషయాన్ని గురించి అమెరికా రేడియో వ్యాఖ్యాతల్లో ఒకరైన రేమండ్ రేమిస్వింగ్ ఇలా అన్నారు. "బ్రిటిష్ సామ్యవాద ప్రభుత్వం తన ఉత్తమ ఆదర్శాలను మరో చక్కని రూపంలో ప్రదర్శించడం మంచిది, జపాను సైనికులచేత, భారతీయ సైనికులచేత ఇండొనీషియా ప్రజల్ని అణగ గొట్టించడం నాగరకతకు అనుగుణ్యంగా లేదు"

బ్రిటిష్ కమ్యూనిస్టు పత్రిక 'డెయిలీ వర్కర్' ఇలా అంది.

"జపాను ఓడిపోవడంతో వలస దేశాల్లో స్వాతంత్ర్యోద్యమ వెల్లువ తప్పదని అందరూ అనుకున్నారు. కాని, ఈ వెల్లువను అణగద్రొక్కడానికి మిత్రదేశాలు జపాను సేనల్ని ఉపయోగిస్తాయని ఎవ్వరూ కలలోనయినా అనుకోలేదు." డచ్చి ప్రభుత్వాన్ని తిరిగి నెలకొల్పడమే తమ ఆశయమన్నట్లు బ్రిటిష్ ప్రభుత్వం స్పష్టం చేసింది. కామన్సుసభలో అట్లీ ఉపన్యాసం యొక్క సారాంశమిదే. "బ్రిటిషు వారితో మాకేలాంటి వైరంలేద"ని సొకార్నో ప్రభుత్వం ప్రకటించింది. వారితో సహకారాన్ని వెల్లడిచేసింది. బ్రిటిష్ సేనలు ముఖ్య నగరాలను స్వాధీనపరుచుకుంటున్నాయి. జావాదీవి రాజధాని బటేవియాలో బ్రిటిష్ సేనలు దిగాయి. డచ్చిసేనల్ని కూడా దింపుతున్నారు.

"మీ తగాలతో మాకేమీ లోక్యం లేదు. మేము తటస్థంగా ఉంటామ"ని బ్రిటిష్‌వారు పైకి చెబుతున్నారు. కాని ఈ తటస్థం ఎలాంటిదో ఇటీవల డాక్టరు సొకార్నో చేసిన ప్రకటన బట్టబయలుచేస్తూంది. "డచ్చి సేనలు మాపైని తుపాకులు కాలుస్తూంటే, మిలిటరీ వ్యవహారాలన్నీ తమ చేతిలో పెట్టుకున్న బ్రిటిష్ అధికారులు వారిని వారించడం లేదు. పైగా బ్రిటిష్ సైనికులు భారతీయ సైనికులు, తమ్చవారితో కలిసి మా పైని తుపాకులు ప్రయోగిస్తున్నారు" బ్రిటిష్ వారికి ఇండొనీషియా నాయకులు ఒక హెచ్చరికను కూడా ప్రకటించారు, "మీరు లోక్యం కలిగించుకోకుండా ఉంటే మూడు రోజుల్లో డచ్చి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొనేలా చేస్తాము. అలా చేయకుండా, మీరు తిరిగి డచ్చి ప్రభుత్వాన్ని ప్రతిష్ఠించ దలచుకుంటే అంతులేని రక్తపాతం తప్పదు." అని హెచ్చరించారు.

మొదటినుంచీ ఇండొనీషియా నాయకులు, డచ్చి ప్రభుత్వంతో సంప్రతింపుల ద్వారా అంతా పరిష్కరించడానికి సంసిద్ధతను వెల్లడి చేస్తూనే వచ్చారు. కాని అహంకారం కొద్దీ డచ్చి సామ్రాజ్యవాదులు వీరి సూచనలను కాలదన్నారు. కాని ఇండొనీషియా స్వాతంత్ర్యపోరాటంయొక్క తీవ్రత, మిత్రరాజ్య అధికారులకు నానాటికి స్పష్టమవుతూంది. దేశమంతా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొంటూందని తెలుసుకున్నారు. సంప్రతింపులద్వారా పరిష్కారం కుదర్చవలసిన అవసరాన్ని వారు గుర్తిస్తున్నారు.

ప్రజా స్వాతంత్ర్యోద్యమాన్ని ఫాసిస్టు ఉద్యమంగా చిత్రించి అణగద్రొక్కాలనుకోవడం కొత్తకాదు. యుగోస్లావియా ప్రజల పోరాటాన్ని ఈవిధంగానే కుదిచిపెట్టాలనుకున్నారు. లాభంలేక పోయింది. గ్రీసు మరో నిదర్శనం. కాని అక్కడ కూడా అంతిమ విజయం ప్రజలదే కాగలదు. ఆగస్టు రోజుల్లో భారత కాంగ్రెసువర్గాన్ని కూడా ఫాసిస్టుసంస్థ అని ఆడిపోశారు. కాని నిజా నిజాలు చరిత్రే రుజువుచేసింది; చేస్తుంది.

"స్వాతంత్ర్య మధుఫలాన్ని నుభవించడానికి అట్లాంటిక్ ఛార్టరు మాకు చక్కని అవకాశమిస్తుంద"ని ఇండొనీషియా ప్రజలు సంబరపడు తున్నారు. కాని, బ్రిటిష్, కమ్యూనిస్టుపత్రిక 'డెయిలీవర్కర్' అన్నట్లు "బ్రిటిష్ డచ్చి ప్రభుత్వాలు అట్లాంటిక్ ఛార్టరును అవమానాల పాల్జేస్తున్నారు." కాని ప్రపంచ ప్రజాశక్తులు తమ శక్తిని చూపక తప్పదు.

4 వ పశ్చిమ గోదావరిజిల్లా

యువజన మహాసభ - ఆటల పోటీలు

తణుకు

నవంబరు 10, 11 తేదీలు - చెడుగుడి మొదలగు ఆటల పోటీలు

,, 12, 13 తేదీలు - మహాసభ; వైజ్ఞానికసభలు, ప్రదర్శనాలు.

ప్రారంభకులు : శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు

అధ్యక్షులు : శ్రీ అల్లూరి సత్యనారాయణగారు

జెండా ప్రతిష్ఠాపన : శ్రీ గారపాటి సత్యనారాయణగారు

వైజ్ఞానిక మహాసభ ప్రారంభకులు : శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు

నవంబరు 6 వ తేదీలోగా చెడుగుడు టీములు పంపాలి. 5 గురు సభ్యులకొక ప్రతినిధి నెన్నుకొని రుసుముతో సహా (0-8-0) 10 వ తేదీలోగా పంపాలి. వేలకు వేలు యువకులువచ్చి మహాసభను జయప్రదం చేయాలి.

— ఆహ్వాన సంఘం.

కృష్ణాజిల్లా యువజన

మహాసభ - ఆటల పోటీలు

నవంబరు 21 నుండి 24 వరకు, కోలవెన్నులో

కృష్ణాజిల్లా యువజనసంఘ వర్కింగు కమిటీ సమావేశం యీ నెల 20 వ తేదీన బెజవాడలో సమావేశమై ఈక్రింది నిర్ణయాలను ఆమోదించింది.

1. జిల్లా మహాసభ; ఆటలపోటీలు నవంబరు 21 నుండి 24 వరకు కోలవెన్నులో జరుపుటకు నిశ్చయించింది.

2. తాలూకా ఆటలపోటీలు, ప్రతినిధుల సమావేశాలు నవంబరు 15 వ తేదీలోగా జరుపవలసినదిగా కోరుతూ తీర్మానించటమైనది.

3. ప్రాథమిక సభ్యులను చేర్పించుట నవంబరు 15 లోగా పూర్తిచేయాలి; నూతన సభ్యులుగా చేరినవారినుండి వచ్చేప్రతినిధులు మాత్రమే తాలూకా, జిల్లా సభలలో పాల్గొనుటకు అర్హులవుతారు.

4. జిల్లా మహాసభ జయప్రదమగుటకు వివిధ ఉపకమిటీలను ఆహ్వానసంఘ సభ్యులతో కలిపి నియమించటమైనది.

స్పోర్ట్సు కమిటీ

(1) వి. ప్రసాదరావు, (2) మిక్కిలినేని బలరామమూర్తి, (3) కె. దశరథరామయ్య.

ఆర్థికం, భోజనం

(1) కోడూరి ఆదిశేషయ్య (ఆహ్వానసంఘాధ్యక్షుడు) (2) చింతపల్లి పాపారావు, (3) యలమంచిలి వరంధామయ్య.

సభలు - ఏర్పాటులు

(1) తాతినేని సూర్యప్రకాశరావు, (2) వై. వి. కృష్ణారావు, (3) జక్కా నముద్రం.

వలంటీరు కమిటీ: కె. వి. నారాయణ

భవదీయుడు
తాతినేని సూర్యప్రకాశరావు,
కార్యదర్శి.

బెజవాడ
28-10-45

(8 వ పేజీ తరువాయి) వరకు ఎంతోమంది విద్యార్థిజీవితాలను నాశనం చేశారు. రాజకీయ అభిప్రాయములు విద్యార్థులలో లేకుండా చేయగల్గుదునని కలలుగన్నారు. కాని ఏమార్పించేయగల్గారు? కాలేజీల్లో రోజురోజుకు దేశసేవకులు సంఖ్యలో పెరుగుతున్నారు.

విద్యార్థి సోదరీ సోదరులారా! వ్యక్తిగత రాజకీయాభిప్రాయములు గల్గి యున్నంత మాత్రాన కాలేజీనుంచి బయటకు పంపటమంటే మన పౌరసత్వ హక్కులను కూడా మట్టిపాలు చేయడమన్నమాట. ఈ విద్యార్థి స్వాతంత్ర్య వ్యతిరేకి యొక్క నిరంకుశ విధానాన్ని అరికట్టి, మన సోదరులైన విద్యార్థులను తిరిగి కాలేజీలో చేర్చుకునే విధంగా, ప్రిన్సిపాలుగారి పైనా, కాలేజీ కమిటీపైనా, ఆంధ్ర యూనివర్సిటీ అధికారులపైనా తీవ్రమైన ఆందోళన ఒత్తిడి చేయవలసిందిగా రాష్ట్ర విద్యార్థుల నందరినీ, ముఖ్యముగా బందరు విద్యార్థులను కోరుచున్నాము.

ఉపాధ్యాయులకు, పట్టణ ప్రజలకు, నా విన్నపమేమంటే ప్రిన్సిపాలుగారు విద్యార్థుల పైననే కాకుండా, లెక్చరర్ల విషయములో గూడ చాల అవమానకరంగా ప్రవర్తించుచున్నారు. కాలేజీ లెక్చరర్ చనిపోతే విచారసూచకంగా సెలవు ఇవ్వడానికి ఏ కాలేజీ ప్రిన్సిపాలు నిరాకరించుతాడు? ప్రతి ఒక్కరి విషయంలోను నిరంకుశంగా ప్రవర్తించే ఈయన ఆటలను అరికట్టటం అందరి కనీస ధర్మం. పౌరసత్వ హక్కులు గోరే ప్రతి వ్యక్తి మా ఆందోళనకు తోడ్పడవలసిందిగా కోరుచున్నాము.

ముఖ్యంగా బందరు కాలేజీ కమిటీ సభ్యులకు విన్నపమేమంటే, మీరు కలుగజేసుకోకుండా వూరుకుంటే ప్రిన్సిపాలు గారి చర్యలు మితిమీరుచున్నవి. కాలేజీ పేరు ప్రతిష్ఠలను తగ్గించేయటమే కాకుండా, కాలేజీలో తీవ్రమైన అశాంతి పరిస్థితులను కలిగించడానికి కారణభూతుడయ్యే ప్రిన్సిపాలుగారి విషయంలో మీరు తప్పక కలుగజేసుకొని, మా విద్యార్థి సోదరులకు న్యాయం జరిగేటట్టుగాను, కాలేజీ శాంతియుతముగా కొనసాగేటట్టుగాను చూడవలసియుంది.

— సీరమాచనేని మధుసూదనరావు
సహాయ కార్యదర్శి,
ఆంధ్ర విద్యార్థి ఫెడరేషన్.

సవరణ

9 వ పేజీ 4 వ కాలము 1 వ పేరాలో "ప్రెసిడెంటు గురుస్వామి (ప్రస్తుతం రాయిడ్లు) పూర్వం ప్రధాన కార్యదర్శి, జి. కృష్ణమూర్తి" అని వున్నది. దీనివల్ల గురుస్వామి రాయిడ్లు అనే అర్థం వస్తున్నది. దీనిని "ప్రెసిడెంటు గురుస్వామి, ప్రస్తుతం రాయిడ్లు పూర్వం ప్రధానకార్యదర్శి, అయిన జి. కృష్ణమూర్తి" అని చదువుకొనవలెను.

"రానున్న మహోదయానికి ఛాలెంజిగా గ్యారంటీ"

జంఘాలశాస్త్రి ఉపన్యాసం

ధన్యోస్మి! ధన్యోస్మి! అహా! ఎట్టి అపూర్వ పర్వదినము! ఎట్టి దివ్యదర్శనము! బ్రాహ్మణధర్మముయెడ భక్తి విశ్వాసాల ప్రకటింపబడ్డాయి ఎందరు శృంగమహాశయులు! రాజచంద్రునికి నీరాజనము లెత్తుటకు ఎందరు దివ్యాంగనలు! శ్రీవారి దివ్యతేజమునకు జోహారు లిచ్చుటకు ఎందరు కలభయ్యలు! దేశబాంధవుడు - దీనరక్షకుడు - హరిజన మిత్రుడు - సంఘసేవకుడు - అహా, ఆదివ్య మూర్తికి దీవనలిచ్చుటకై ఎందరునాయకమ్మన్యులు! నాయకులు! వినాయకులు! ఎందరు ప్రహ్లాదులు! ఎందరు విభీషణులు! రైతులు భక్తితో సమర్పించు స్వేదజలములను అశ్రుజలములను దయతో స్వీకరించి తన బంగరు కాంతులతో వారి ననుగ్రహించు అభినవ మార్తాండభగవానుడు శ్రీవారి దివ్యతేజమును చూడ ఈచర్మ చక్షువులు చాలకున్నవి. 'అహా ఏమీనా భాగ్యము జన్మ తరియించెన్! నేటికినా కర్మ ఫలియించెన్!

(సభలో కలకలము - నవ్వులు)

నాయనలారా! ఎందుకు ఆ పకపకలు! ఇకిలికిలు! ఎందుకు ఆకలవరము! ఎందుకు ఆ సలవరము! ఎందుకు ఆ కలకలము! ఎందుకు ఆ నసుగుడు! ఎందుకు ఆ గొణుగుడు!....ఆ! తెలిసింది....ఎవరు! మీరా! మన బుషుల నాగరికతమరిచి రష్యా నాగరికతను పాడుచేసేవారా! మన ధర్మశాస్త్రమును మరచి మార్క్సు మతమర్మమును వెతికేవారా! నాలుగు పదకాల పిలకసరోని సొరటముశి మీనమునకు మురిసిపోయేవారా! నాయకులారా! మీలో జాతీయత వుంటే - భారత రక్తముంటే ఉపనిషత్తుల మీద బుషులమీద శ్రీరామచంద్రుని మీద మాంధాతమీద మీకు గౌరవముంటే మీరు పణుగుతారా! గొణుగుతారా! 'నావిష్ణుః పృథివీపతిః' అను శాస్త్రవచనమును తిరస్కరించి రాజులేని అరాచకంకోసం అధర్మం కోసం పరుగెత్తుతారా! రాజులేని రాజ్యం రౌతులేని గుర్రం మొగుడులేని ముండ, అని మన శాస్త్రకారులు, పెద్దలు ఉపదేశించలేదా! ఎక్కడో గ్రీసులో, యుగోస్లావియాలో వాళ్ల రాజును తెలిసి తన్ని(?) వెళ్లగొట్టారని(?), మనంకూడ అదేనా! వాళ్ళ నాగరికత వేరు - మన నాగరికత వేరు - వాళ్ళ శీతోష్ణస్థితి వేరు-మనదివేరు. వాళ్ళరంగు వేరు మనదివేరు వాళ్ళ కట్టువేరు, బొట్టువేరు, జుట్టువేరు. కోటప్పగారు చూరులో కొరివిపెట్టుకుంటే మనం కూడా పెట్టుకోవలసిందేనా! యావత్ ప్రపంచానికి నూతన సందేశాన్ని యివ్వడానికి భగవంతునిచే ఆదేశింపబడిన ఈ భారతదేశం పవిత్ర భారతదేశం-అనాది సిద్ధమైన సంస్కృతిగల ఈ భారతదేశం, నిన్నకాక మొన్న కళ్లు విప్పిన అనాగరిక దేశాల ననుసరించవలసిన గతి పట్టిందా! ఎంత దుస్థితి! ఎంత గ్రుడ్డితనము! ఎంత విదేశ వ్యామోహము!.... హరహరా! పాపం శాంతించుగాక!

ఎక్స్‌ప్లో - ఏమిటి నాయనా ఆమాట! ఎక్స్‌ప్లాయిటేషనా! అంటేనా! మన వేదాలలో - ఉపనిషత్తులలో - పురాణాలలో ప్రబంధాలలో - బాలశిక్షలో, సుమతీశతకంలో ఎక్కడాలేని విదేశీ మాటతో, మన సంస్కృతిని మైలపడేస్తారెందుకు! 'జీవో జీవస్య జీవనం' అను భాగవత వాక్యము విన్నారా! ఒక ప్రాణిని తిని మరోప్రాణి జీవించుట జగత్తును పాలించేమహాసూత్రము. ఈ జీవిత సూత్రాన్ని ఎక్స్‌ప్లాయిటేషన్ అని రష్యా భాషలో తిట్టడం చాలాశోచనీయమైన విషయం "యథల్పాల్ప(?) మదంత్యాద్యం వారకోవత్సష(?) ట్పదాః" అనగా తుమ్మెదలు పుష్పములనుండి మకరందము నాస్వాదించినట్లు-లేగదూడలు గోమాత క్షీరమును త్రాగినట్లు - జెలగలు రక్తమును పీల్చినట్లు - ప్రజల ధనమును రాజు ఆకర్షించాలని శాస్త్రములు ఘోషించే పరమధర్మాన్ని ఎక్స్‌ప్లాయిటేషన్ అని దూషించడం భారతీయనాగరికతను, సంస్కృతిని విజ్ఞానాన్ని హేళనచేయడం - అవమానపరచడం. కాక మరేమిటి! (సిగ్గు సిగ్గు అని కొన్ని కేకలు) ప్రజల వద్దనుండి సేకరించిన ధనము సూర్యునిచే ఆకర్షించబడిన జలము వర్షరూపమున ప్రజలచేరినట్లు - ప్రజలను చేరుతూనే వుంటుంది. కవులు! వందితులు! - వందిమాగధులు, కళాపురుషులు! కళాస్త్రీలు! ఎందరు శ్రీవారిచే సన్మానింపబడ్డారు! దాన ధర్మాల వలన - ఎలక్షన్‌యాగాలవలన — అశ్వక్రీడాది వినోదముల వలన నిరతాగ్నిహోత్ర సోమపానాది విధ్యుక్త కర్మావలంబనము వలన, భవన నిర్మాణాది సత్కర్మల వలన ప్రజలధనము తిరిగి ప్రజలకుచేరడం మన సాంప్రదాయ సిద్ధమైన సనాతన ధర్మం. భారతీయ సాంప్రదాయములు వెగటుగా తోచే పెంకివృందకు(?) ఇది ఎక్స్‌ప్లాయిటేషన్‌గా తోచడం వింత కాదు. (ఎక్స్‌ప్లాయిటేషన్ జిందాబాద్ అని కొన్ని కేకలు)

శ్రీవారి కులం మనలో చేరడం భరత మాత సుకృతఫలమని చెప్పాలి. శ్రీవారు కూడ అచిరకాలంలో మన ఉద్యమంలో చేరతారని నాపుట్టినమ్మకం. అలా చేరిననాడు మనకు మన పెద్దలకు శాశ్వత బ్రహ్మలోక ప్రాప్తి కలిగి తీరుతుందని నాగాఢ విశ్వాసం. అహా ఎంత హృదయ పరివర్తన! అహా శ్రీవారి హృదయంలో .... మన మెదడులలో ఎంత విప్లవం! ఈ మహావిప్లవం ముందు ఫ్రెంచివిప్లవమేపాటి! జావావిప్లవమేపాటి! ఈ ధర్మవిప్లవం ముందు రష్యా విప్లవమేపాటి! అదిగో దివ్యతేజము! అనే బ్లాక్ అవుట్ రాత్రుల కటికిచీకటులను పటాపంచలుగ చేయజాలిన శ్రీవారి దివ్యతేజస్సు మన ఉద్యమానికి నూతన వెలుగును, శోభను ప్రసాదించగలదు. తమ యశోచంద్రికలచే భారతభూమిని శ్వేతకాంతి ప్రభాభాసితముగ చేసిన యిట్టి రాజచంద్రుల దివ్యతేజము - రానున్న మహోదయమునకు గ్యారంటీ - ముమ్మాటికి గ్యారంటీ! ఛాలెంజిగా గ్యారంటీ! (చాలు! చాలు! కూర్చో! మేం మాట్లాడాలి అని కేకలు)

రైతు సోదరులారా! నా ప్రియబిడ్డలారా! బలరామాంశ సంభూతులారా! మీరుమాట్లాడదలచినది నాకు తెలుసు. మాట్లాడవలసిందే. కాని మీకెందుకా శ్రమ. కూర్చోండి మీరు చెప్పవలసింది నేనే చెబుతాను. (కూర్చో! కూర్చో! అని కేకలు) కూర్చుంటాను. రెండు మాటలు మీ హృదయంలోని చెప్పి కూర్చుంటాను. రాజుకు పన్నులు చెల్లించే టప్పుడు భక్తితో ఫలాపేక్షలేక చెల్లించడం భారతీయ సంప్రదాయం. మాకు రోడ్లు వేయాలి! చెరువు మరమ్మతులు కావాలి! స్కూళ్లు కావాలి! పన్నులు తగ్గాలి! అని అర్థమైనవాళ్ళు చెప్పిన దుర్బోధలవల్ల ఇట్టి సంకుచితమైన - ఆధ్యాత్మిక విరుద్ధమైన కోర్కెలు కోరడం మన ధర్మసూత్రాలకు విరుద్ధం. తల్లి పిల్లను పోషించేటప్పుడు ఫలమును కోరుతుందా! భార్యకు వివిధ భూషణముల నిచ్చుభర్త ఆమె మందహాసమును తప్పమరేఫలమును కాంక్షిస్తున్నాడు! గీతాచార్యునినిష్కామ కర్మసూత్రమే మానవజాతికి వెన్నెముక. రైతుసోదరులారా! మీరు యీ నిష్కామ కర్మ ననుష్ఠించండి. మన ప్రజా సామాన్యం నిష్కామ కర్మను అవలంబించినప్పుడే మన దేశానికి - ప్రపంచానికి ముక్తి. అందుకై కష్టపడాలి! కష్టపడందీ కార్యం కాదు — కష్టేఫలీ అన్నారు (ఏ బొంద అన్నారు. కూర్చో అని తిరిగి కేకలు గగ్గోలుగా జనం లేచిపోతారు శాస్త్రి శ్రీరాముని వైపు తిరిగి) ఇంతమంది ఒక్కసారి లేవడం రానున్న మహోదయానికి గ్యారంటీ! మీ తరఫున శ్రీవారికి నాగ్యారంటీ కూర్చుంటున్నాను. సెలవామరి వసస్తే!

ఓం శ్శాంతి శ్శాంతి శ్శాంతిః

(1వ పేజీ తరువాయి) తరవాతవచ్చేతరాలవారు మనం చేసిన పొరపాటుకు నిందించి తీరుతారు.

ఈ భారత జాతీయసైన్యంలో అనేక తరహాలవారున్నారు. బ్రిటిష్ సైన్యాధికారులు బర్మానుంచివెనక్కు వచ్చినప్పుడువీరిలో చాలామంది భారతీయసైనికులు బర్మాలోనే వుండి జాతీయసైన్యంలో సామాన్య సైనికులుగా పోయారు. వీరిలో మలయా సయాం మొదలైన దేశాల్లో బ్రిటిష్ ప్రభుత్వం క్రింద ఉద్యోగాలుచేస్తే సివిలియన్ ఉద్యోగస్థులు కూడా ఇందులోచేరారు. అధికారుల విషయం. యిది మరికొందరు ఇదివరకు బ్రిటిష్‌పాలకవర్గంక్రింద మిలిటరీలో ఆఫీసర్లుగాను నాన్ కమీషన్డ్ ఉద్యోగస్థులుగాను పనిచేసినవారు కూడా యీకొత్తసైన్యంలో పెద్దపదవుల్లోకి వచ్చారు. మరొక భాగం మధ్యతరగతినుంచి వచ్చిన భారతీయవిద్యార్థులు. వీరు అంతకు ముందే జీవనాధారం కొరకు యితర దేశాలకు వెళ్ళి అక్కడే నివాసాలేర్పరచుకున్నారు. వీరు సుభాస్‌బోసు యేర్పరచిన తాత్కాలిక ప్రభుత్వంతో కలిసి పనిచేశారు. మన దేశములో, భారత సైనికులెలా నివసిస్తున్నారో ఎలా పనిచేస్తున్నారో. ఎలా ఆలోచిస్తున్నారో యీ జాతీయసైన్యములోచేరినవారిలోఎక్కువమంది అలాగే జీవించేవారు; అలాగే పనిచేసేవారు; అలాగే ఆలోచించేవారు. పొట్టకూటికోసం బ్రిటిష్‌అధికారుల క్రింద సైనికులుగాచేరినట్లే, జపానుఅధికారులక్రిందవీరుచేరారు. త్వరలో తమ దేశానికివెళ్ళి పెళ్లాం బిడ్డల్ని చేరుకోవడానికి యిదితప్ప మరోమార్గం వారికి కనబడలేదు. అందువల్ల మలయన్ ప్రజలలో గాని, బర్మా ప్రజల్లోగాని, వీరు విశ్వాసపాత్రులు కాలేక పోయారు. తూర్పుబెంగాల్ లోను, అస్సాంలోను, ప్రజలు వీరోసైనికులపట్ల ఎలాంటి అభిప్రాయాన్ని కలిగి యుండేవారో, బర్మా మలయాలలోను ఇతర ఆగ్నేయ ఆసియాదేశాలలోను, ప్రజలు యీ భారత జాతీయ సైన్యాన్ని గురించి సరిగా అలాంటి అభిప్రాయాన్నే కలిగి యుండేవారు. అందుకు కారణాలు కూడా ఒకటే. యుద్ధ కాలమంతాబర్మాలో నివసిస్తూ పనిచేసిన ఆంధ్ర కార్మికులు తమిళ కార్మికులు, ఒరియా కార్మికులు, చిట్టగాంగ్ కార్మికులు మాకిచ్చిన భోగట్టానుబట్టి తెలుసుకోగల్గింది యేమంటే, మన దేశంలో ఉన్న భారత సైనికుల్ని మన సైనికులుగా ఎంత పరిగణిస్తున్నామో. వీరుకూడా భారతజాతీయ సైన్యాన్ని అంతగానే తమ సైన్యంగా పరిగణించారు.

ఇదీ గత చరిత్ర

జపాను ఓడిపోయాక

మలయా, బర్మాలలో జపాను సేనలు ఓడిపోయాక భారత జాతీయ సైనికులలో ఎక్కువమంది బ్రిటిషువారి చేతుల్లో పడ్డారు. బ్రిటిషు అధికారులు వీరిపట్ల అతిక్రూరంగా, కసితీర్చుకుంటున్నట్లు ప్రవర్తించారు. మొదట వీరిని జైళ్ళలో నిర్బంధించడం. తరవాత భోగట్టాకోసం చిత్రవధలు చేయడం జరిగింది. ఈవిధంగా సి. ఐ. డీ లు "పరీక్ష" చేసిన తరవాత కొందరిని విడుదల చేసేవారు. కాని. వెంటనే వారివారి గ్రామాలకు పంపివేసి, అక్కడనుంచి కదలకూడదని ఇంటర్న్‌మెంటులో ఉంచారు. ఆయా గ్రామాలలో గ్రామమునసబులు, కరణాలు వీరి జీవితాన్ని దుర్భరం చేస్తున్నారు. పంజాబులో అనేక గ్రామాలనుంచి యిట్టి రిపోర్టులు మాకు చాల వస్తున్నాయి. కొన్ని వేల మంది యింకా జైళ్లలోనే మ్రగ్గుతున్నారు. వారినిగురించి ప్రభుత్వంఎట్టివివరాలను యివ్వడంలేదు. ఎంతమందిఉన్నారో ఎలాంటి సౌకర్యాలు వున్నాయో మొదలైన భోగట్టావహితం మనకు రావడంలేదు.

వీరిని విచారణచేసే నైతికాధికారం విదేశీ ప్రభుత్వానికి లేదు. భారతీయులకు అధికారం హస్తగతం చేయకుండా నిరంకుశంగా పరిపాలించడంవల్లనే భారత జాతీయ సైన్యంలో అనేకులు చేరారు. బ్రిటిష్ పరిపాలన క్రింద భారతీయుల స్వాతంత్ర్యాశయం భగ్నమవుతూండడం వల్లనే అసంతృప్తితో వీరు మరొక సామ్రాజ్యసైన్యంలో చేరారు.

తోవతప్పిన దేశభక్తులు

యుద్ధకాలంలో మనంజాతీయప్రభుత్వాన్ని సాధించుకొనగలిగియుంటే, వేలకొలదిగా ఉన్న మనతోటి దేశీయులు యిప్పటిమాదిరిగా జైళ్ళలో మ్రగ్గవలసిన గతి వచ్చేది కాదు. వారిని త్రోవతప్పినదేశభక్తులుగా పరిగణించి, ఆప్రభుత్వంసరియైన రాజకీయపరిజ్ఞానం ఇచ్చియుండేది. ఆర్థికంగా ధనసహాయం, ఇతర సహాయంచేసి, ఉత్తమ పౌరులను తయారుచేసియుండేది. పునర్ని (మిగతా 2వ పేజీలో)

Editor : M. Chandrasekhara Rao, Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada

END OF ISSUE